కర్నూలు | నంద్యాల వార్త

30 సెప్టెంబర్ , 2023 శనివారం పేజీలు 4

వాహనదారులకు చేయూత..

- వాహనమిత్ర పథకం జిల్లాలో 8,892 మందికి రూ.8.89 కోట్లు జమ..

నంద్యాల, సెప్టెంబర్ 29, ప్రభాతవార్తః వైయస్ఆర్ వాహనమిత్ర పథకం కింద నంద్యాల జిల్లాలో 8,892 మంది లబ్దిదారులకు 8.89 కోట్లు పంపిణి చేశామని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని విడియో కాన్ఫరెన్స్ హాల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్రెడ్డి విజయవాడ నుంచి వరుసగా 5వ ఏడాది వాహనమిత్ర పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా రూ.2,75,931 లబ్దిదారులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున రూ.275.93 కోట్ల ఆర్థికసాయాన్ని బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమచేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్బాష, మైనార్టీ ప్రభుత్వ సలహాదారు హబిబుల్లా, రాష్ట్ర దృశ్యకళల డైరెక్టరు సునీత అమృతరాజ్, జిల్లా రవాణా అధికారి జివి శివారెడ్డిలు పాల్గొన్నారు. ఈసందరర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఆటో, టాక్సీ, ఎండియు అపరేటర్లు, మాక్స్క్యాబ్ డ్రైవర్లకు ప్రభుత్వం అండగా ఉంటుందని వారు సకాలంలో ఇన్సురెన్స్ అవసరమైన రిపేరీలు చేయించుకు నేందుకు ఈ డబ్బు అవసరం అవుతుంద న్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 1191 మందికి రూ.1.19 కోట్లు, బనగానపల్లెకు 1074 మందికి రూ.1.07 కోట్లు, డోన్లో 1221 మందికి రూ.1.22 కోట్లు, నందికో ట్కూరులో 1565 మందికి రూ.1.56 కోట్లు, నంద్యాలలో 1862 మందికి రూ.1.86 కోట్లు, పాణ్యంలో 554 మందికి రూ.55.04 లక్షలు, శ్రీశైలంలో 1422 మందికి రూ.1.42 కోట్లు జమచేశామన్నారు. పార్టీలకతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు లబ్దిచేకూర్చడమే రాష్ట్ర ముఖ్యమంత్రి అశయం అన్నారు.

కర్నూలు హార్ట్ ఫౌండేషన్లో..
ప్రపంచ హృదయ దినోత్సవాలు

కర్నూలు అర్బన్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్తః ప్రపంచ హృదయ దినోత్సవ వేడుకలు యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా అధ్వర్యంలో హెల్త్లక్బ్ ఏ క్యాంపు నందు డా.పి చంద్రశేఖర్, ఎండి, డిఎం,ఎఫ్ఏసిసి కార్డియాలజిస్టు, కెహెచ్ఎఫ్ కర్నూలు అధ్యక్షతన వేడుకలు జరిగాయి. డా.చంద్రశేఖర్ మాట్లాడుతూ హార్ట్ఫౌండేషన్ స్థాపించడానికి దాదాపుగా రూ.50 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు టీజి వెంకటేష్ తన సహాయ సహకారం ఈ హార్ట్ ఫౌండేషన్కు ఇవ్వడం జరిగిందని గుర్తుచేశారు. దాదాపు గుండె వ్యాధికి సంబంధించి ఆరోగ్యసమస్యలున్న కూడ గెండెపై ఒత్తిడి లేకుండా ప్రతి వ్యక్తి వ్యాయామం తోపాటు తీసుకుపోయ ఆహారపు అలవాట్లు కూడ చుసుకుంటే గెండె ఒత్తిడి తగ్గి గుండె నొప్పిని నివారించడానికి వీలు అవుతుంది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.జార్జీ జోషఫ్ ఎండి డిఎం, ఎసీ ఎస్ఐ క్రిస్టియన్ మెడికల్ కళాశాల కార్డియాలజి ప్రొఫెసర్, మాజీ రాజ్యసభ సభ్యులు టీజి వెంకటేష్ మాట్లాడుతూ ప్రతిఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని ధ్యానం చేయాలని, చేడు అలవాట్లకు పోకుండా వుంటే ఒత్తిడి తగ్గి గుండెపోటు వచ్చే అవకాశం తగ్గుతుందని తెలిపారు. ఈకార్యక్రమానికి ప్రపంచ హృదయదినోత్సవ పాటను పాడి సిడిని విడుదల చేసిన అతిథులు పాట చాల అద్భుతంగా పాడారని పవన్కుమార్, చరణ్ను అభినందించారు. ఈకార్యక్రమంలో నరసింహారావు రీజినల్ బ్యాంకు అఫ్ ఇండియా కర్నూలు,కెవి సుబ్బారెడ్డి, పోతన, అంబేద్కర్, దేవశంకరయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని డా.చంద్రశేఖర్ తెలిపారు.

నిద్రావస్థలో.. వైద్యశాఖ..!

రిజిస్ట్రేషన్లు, నిపుణులు లేని మెడికల్ ల్యాబ్లు

నియోజకవర్గాల్లో పూర్తిగా రిజిస్ట్రేషన్ లేని డయాగ్నస్టిక్ సెంటర్లు

కర్నూలు జిల్లాలో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రైవేట్ మెడికల్ ల్యాబోరేటరీలు డ్రయాగ్నస్టిక్ సెంటర్లు లేవు... సదరు నాలుగు నియోజకవర్గాలకు చెందిన ప్రజలు రక్తపరీక్ష మొదలు ప్రతి చిన్నపరీక్షకు కర్నూలు జిల్లా కేంద్రానికి పరుగులు తీస్తున్నారట.. ఇదంతా వినటానికి విడ్డూరంగా ఉంది కదా... అక్షరాలా ఇది విడ్డూరమే. ఎందుకంటే ప్రతి నియోజకవర్గంలో 20 నుంచి 50 ప్రైవేటు ల్యాబోరేటరీలుడ్రయాగ్నస్టిక్స్ సెంటర్లు పనిచేస్తున్నాయి. నాలుగు నియోజకవర్గాల విషయంలో అబద్ధం ఏమీ లేదు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నివేదికలలో అలా ఉంది. నాలుగు నియోజకవర్గాలకు సంబంధించి ఒక్క ల్యాబ్ కూడా రిజిస్ట్రేషన్ చేయించుకోలేదట. దారి వెంట వెళ్లే సామాన్య ప్రజలకు కూడా కనిపించే ల్యాబోరేటరీలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు కనిపించలేదా అన్న అనుమానం కలగడం సహజమే. వాస్తవానికి ల్యాబ్లను తనిఖీ చేసే ప్రత్యేక విభాగం ఇక్కడ లేదట. గతంలో ఉండేది, ఇప్పుడు లేదు. దీంతో మెడికల్ టెస్ట్లు చేసే ల్యాబ్లు ఇష్టారాజ్యంగా దూసుకుపోతున్నాయి.

కర్నూలు, సెప్టెంబరు 29, ప్రభాతవార్త : కర్నూలు జిల్లా కేంద్రంలో 36 ల్యాబ్ డయాగ్నస్టిక్ సెంటర్లు వైద్య ఆరోగ్య శాఖలో రిజిస్ట్రేషన్ చేసుకున్నాయి. ఆదోని పట్టణంలో ఆరు సెంటర్లు రిజిస్ట్రేషన్ చేసుకున్నాయి. ఎమ్మిగనూరు పట్టణంలో రెండు సెంటర్లు రిజిస్ట్రేషన్ చేసుకున్నాయి. ఇతర ల్యాబ్లకు వైద్య ఆరోగ్య శాఖకు సంబంధం లేదు. అది వారి ఇష్టారాజ్యం. మరి అడగాల్సిన వైద్యశాఖ అధికారులు ఎందుకు అడగడం లేదు. అదే కర్నూలు జిల్లా మెడికల్ అండ్ హెల్త్ విభాగం ప్రత్యేకత. ఇక్కడ జిల్లా వైద్య అధికారి పర్యవేక్షణ అంతంత మాత్రమేననే విమర్శ ఉంది. దీంతో ఆ శాఖలో పనిచేసే వివిధ విభాగాలు ఎవరి ఇష్టప్రకారం వారు పనిచేస్తారు. కర్నూలు జిల్లాలో వందల సంఖ్యలో ప్రైవేటు ఆసుపత్రులు ఉన్నాయి అందులో 70% ఆసుపత్రులకు అనుబంధంగా ల్యాబోరేటరీలు ఉన్నాయి. ఇక ఆసుపత్రులకు అనుబంధం కాకుండా వందల సంఖ్యలో ల్యాబ్లు ఉన్నాయి. ప్రతి ల్యాబోరేటరీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. కానీ ఇక్కడ మాత్రం జిల్లా మొత్తానికి 43 సెంటర్లు మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకున్నాయి. అందులో ప్రత్యేకించి కోడుమూరు, మంత్రాలయం, పత్తికొండ, ఆలూరు నియోజకవర్గంలలో ఉన్న ఏ ఒక్క సెంటర్ కూడా రిజిస్ట్రేషన్ చేసుకోలేదు.

రిజిస్ట్రేషన్ విషయం పక్కనపెడితే ప్రతి లేబొరేటరీలో రిపోర్టులు ఇచ్చేందుకు నిపుణులు ఉండాలి. ఉదాహరణకు బయాప్సీ, సిపిపి తదితర టెస్టులకు సంబంధించి నివేదిక ఇవ్వాలంటే పెథాలజిస్ట్ మాత్రమే అర్హుడు. ఇక షుగర్ టెస్ట్, లిపిడ్ప్రొఫైల్, హార్మోన్స్ తదితర పరీక్షలలో బయో కెమిస్ట్ మాత్రమే రిపోర్ట్ ఇవ్వాలి. ఇక హెచ్ఐవి, వైరల్ టెస్ట్, పిసిఆర్, కరోనా లాంటి టెస్టులు చేయాలంటే మైక్రోబయాలజిస్ట్ ఉండాలి. జిల్లాలో ఇలాంటి నిపుణులు ఉన్న లేబరేటరీ పదిలోపే ఉన్నాయి. మిగిలిన అన్ని లాబరేటరీలు ఎక్కడో ఉన్న పెథాలజిస్ట్కు నెలవారి ఫీజు నిర్ణయించుకొని వారి పేరుతో సదరు టెస్టులు చేస్తారు. అంటే కర్నూలు నగరంలో ఉన్న డయాగ్నస్టిక్ సెంటర్లో బయాప్సీ, సీపీపీ లాంటి టెస్టులు ల్యాబ్ అసిస్టెంట్లు చేస్తారు. రిపోర్టు మాత్రం హైదరాబాద్లోనో మరి ఎక్కడో ఉన్న పెథాలజిస్ట్ డిజిటల్ సిగ్నేచర్తో కానీ కాపీ సిగ్నేచర్తో గాని ఇస్తారు.

● వివరాలు 2లో

టిడిపి సానుభూతి పరుల ఓట్లు గల్లంతు..!

కర్నూలు న్యూసిటి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్తః టిడిపి అధినేత చం ద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ టీజి భరత్ అన్నారు. కరూ ్నలులోని ధర్నా చౌక్ వద్ద టిడిపి అధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈసందర ్భంగా నేతలు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించి నిరసన తెలిపారు. అనంతరం టీజి భరత్ మాట్లాడుతూ ఎలాంటి అధారాలు లేకుండా అరెస్టు చేసిన కేసు భారతదేశంలో ఇదే కావచ్చాన్నారు. టిడిపి కార్యకర్తలు తమ కుటుంబ సభ్యులు ఈవిషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. రాష్ట్రంలో పన్నులు పెరిగాయని, కరెంటు బిల్లు పెరిగిపోయిందన్నారు. పేదలకు మూడు పూటల అన్నం పెట్టె అన్న క్యాంటీన్లు మూతపడ్డాయన్నారు. ఒక పెన్షన్ దారుడు మూడు పూటల అన్నక్యాంటీన్లో అన్నం తింటే ఇంకా రూ.500లకు పైగా మిగిలేదన్నారు. టిడిపి పార్టీ సానుభూతి పరుల ఓట్ల ఉన్నాయో లేదో ప్రతి 15 రోజుల కోకసారి చెక్చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాలని కర్నూలు తాను ఎమ్మెల్యే అయితే రాష్ట్రంతో కర్నూలు అభివృద్ధిలో ముందుకు పోతుందన్నారు. చంద్రబాబు కూడ కర్నూలుకు హైకోర్టు బెంచి తీసుకోస్తామని చెప్పారన్నారు. లాయర్లు ఆలోచించాలని కర్నూలు అలోచించాలని కర్నూలుకు హైకోర్టు రావడం అంత సులువుకాదన్నారు. ఇదిసుప్రీంకోర్టులో తేలాల్సిన అంశం అన్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ రవరణమ, నాగరాజుయాదవ్, అబ్బాస్, రాజలక్ష్మి, రాజశేఖర్ యాదవ్, రామాంజనేయులు, చంద్రశేఖర్, వినోద్, బాలు, ఏసు, మహేష్, ప్రభాకర్, సుంకన్న, ప్రసాద్ రావు, శారదమ్మ, అఖీల్, శివ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష.. సక్సెస్ చేయాలి

: క్యాంపులకు వచ్చిన రోగులకు సంతృప్తికరంగా వైద్య సేవలు అందించాలి - జిల్లా కలెక్టర్

కర్నూలు, సెప్టెంబరు 29, ప్రభాతవార్త : జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులకు వచ్చిన రోగులకు సంతృప్తికరంగా వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన అధికారులను ఆదేశించారు.. శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి జగనన్న ఆరోగ్య సురక్ష అమలుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగనన్న సురక్ష అమలుపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.. వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ నారపరెడ్డి మౌర్య, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జె.సుధాకర్, కర్నూలు మేయర్ బి.వై. రామయ్య, మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఎంపిడిఓ లు, తహశీల్దార్లు, మెడికల్ ఆఫీసర్స్,మునిసిపల్ కమిషనర్ లు, ఐసీడీఎస్ అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్ లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శనివారం నుండి ప్రారంభించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను విజయవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.. క్యాంపుల్లో రోగులకు అవసరమైన విధంగా నిర్దేశించిన 7 అంశాలకు సంబంధించిన బీపీ, షుగర్, హిమోగ్లోబిన్, మూత్రం, మలేరియా, డెంగ్యూ , గళ్ళ ఆరోగ్య పరీక్షలను చేయాలన్నారు.. మెడికల్ క్యాంపులకు ఎక్కువ మంది వచ్చే అవకాశం ఉన్నందున గ్రామ సచివాలయాల్లో కాకుండా స్కూల్స్ లో కానీ, పెద్దగా ఉన్న ఆవరణం ఉన్న ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలన్నారు.. ఎంపీడీవో తహసిల్దార్లు, మెడికల్ ఆఫీసర్లు, మండల్ స్పెషల్ ఆఫీసర్లు సమిష్టి కృషితో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను విజయవంతం చేయాలన్నారు. రోగులకు సంతృప్తికరంగా వైద్య సేవలు అందిం చాలని కలెక్టర్ ఆదేశించారు. ఏర్పాట్లపై మండల వారీగా తహసిల్దార్ ఎంపీడీవోలను మున్సిపల్ కమిషనర్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. టెలి కాన్ఫరెన్స్లో మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, డిఎంహెచ్ఓ రామ గిడ్డయ్య, ఐసిడిఎస్ పిడి వెంకట లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు..

వైభవంగా పీఠాధిపతి సీమోల్లంఘన కార్యక్రమం

- **పీఠాధిపతి ఛాతుర్మాస దీక్షల విరమణ**
- **పీఠాధిపతికి ఘనంగా ఊరేగింపు**
- **అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

మంత్రాలయం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల సీమోల్లంఘన కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు,శ్రీమఠం అధికారులు సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పీఠాధిపతి శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పీఠాధిపతిని కొండాపురం ఆంజనేయస్వామి దేవాలయం నుండి శ్రీ రాఘవేంద్రస్వామి సర్కిల్ మీదుగా శ్రీమఠం వరకు ప్రత్యేక రథంపై ఉంచి మంగళ వాయిద్యాలు, మేళతాళాలు, బాణసంచాలతోఅంగరంగ వైభవంగా అశేష భక్తుల మధ్య ఊరేగించారు. పీఠిధిపతిని భక్తులు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అభిషేకం చేశారు. పీఠాధిపతికి భక్తులుతులాభారం నిర్వహిం చారు. లోక కళ్యాణం కోసం పీఠాధిపతి సుమారు 70 రోజులపాటు ఈ ఛాతుర్మాస దీక్షలు చేశారు. ఈ ఛాతుర్మాస దీక్షలు ముగియడంతో పీఠాధిపతికి సీమోల్లంఘన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పండితకేసరి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత రాజా ఎస్ గిరియాచార్, ఏఏఓ మాధవశెట్టి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, మేనేజర్లుఎస్కె శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, పిఆర్ఓ వ్యాసరాజాచారి. ద్వారపాలక అనంతస్వామి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

ప్రభుత్వం వాస్తవాలను పక్కనపెట్టి..
అసత్యాలను ప్రచారం చేస్తోంది..!

- తెదేపా ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు

ఆదోని,సెప్టెంబరు 29,ప్రభాతవార్త స్కిల్ డెవలప్మెంట్ కేసులో ప్రభుత్వం వాస్తవాలను పక్కనపెట్టి అసత్యాలను ప్రచారం చేస్తుందని తెదేపా ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు అన్నారు. పట్టణంలో తెదేపా అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెదేపా సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు ఆద్వర్యంలో ఎన్టఆర్ విగ్రహం వద్ద 17వ రోజు నిరసన తెలిపి రిలేనిరాహార దీక్షలు చేపట్టారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు సంఘీభావంగా శుక్రవారం క్లస్టర్లో యూనిట్, బూత్ కన్వినర్లు దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా మీనాక్షినాయుడు మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు ఎలాంటి తప్పు చేయలేదని లక్షలాది మంది విద్యార్థులు శిక్షణ పొందితే కళ్లుండి చూడలేని వైసిపి మంత్రులు,ఎమ్మెల్యేలు దుష్ప్రచారానికి పాల్పడ్డారన్నారు. నిరంకుశ పాలన, అన్యాయాన్ని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించడం తప్ప రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి కనిపించడం లేదన్నారు. జగన్ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు మానుకోవాలని హితవుపలికారు. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. దీక్షలో తెదేపా నాయకులు,కార్యకర్తలు దొడ్డనగేరి శివప్ప, నాగేందర్రెడ్డి, చిన్నప్ప,జి హనుమంతు, కళ్యాణ్,షఫీ, సులేమాన్,రామాంజి,రంగన్న,హనుమాన్ నగర్,బల్లేకల్ రాందాస్ తదితరులు కూర్చున్నారు. ముస్లిం మతపెద్దలు, ముస్లిం సోదరులు దీక్ష శిబిరం వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో నాయకులు రంగస్వామి నాయుడు, రామస్వామి, శంకర్, మల్లికార్జున,రంగన్న,వలమన్న,లోకనాథ్రెడ్డి,శాదిక బేగం,తదితరులు పాల్గొన్నారు.

చిన్నతుంబళంపై.. పాలకుల చిన్నచూపు..!

- : ఇరవై రోజులుగా రోడ్లపై మురుగునీరు
- : పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి
- : అందుబాటులో లేని సర్పంచ్
- : దుమ్మెత్తిపోస్తున్న గ్రామస్తులు

2లో

నల్లమలలో పర్యటకులకు.. ఏకోటూరిజం..!

- : అక్టోబర్ 1వతేది నుంచి పునప్రారంభం
- : పెద్దపులుల కలయికతో మూతపడ్డా టూరిజం
- : కొంత హంగులతో పర్యటకులకు శోభా
- : ఆత్మకూరు వన్యప్రాణి అటవీ డివిజన్లో నల్లమల అందాలు
- : పర్యటకులకు సౌకర్యలు కల్పిస్తాం
- : నాగులూటి రేంజర్ దొరస్వామి

ఆత్మకూరు సెప్టెంబర్29, ప్రభాతవార్త: నల్లమలై జంగిల్ క్యాంపుతో అంతర్జాలంలో అటవీశాఖ అధికారులు స్పేషల్ కాటేజిలు, సాపారి వంటి సౌకర్యాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆన్లైన్లో ముందస్తుగానే బుకింగ్ చేసుకుంటే పర్యటకులకు అన్ని విదాలుగా మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా అటవీశాఖ చోరవ తీసుకున్నట్లు సమాచారం. ఏకోటూరిజం పరిధిలో కాటేజిలలో ఒకరోజు అక్కడే ఉండే పర్యటకులకు జంగిల్ సఫారి ద్వార అటవీ మార్గంలో ఉదయం 6.30గంటల నుంచి 8.30 గంటల వరకు దాదాపు 18 కిలో మీటర్లు అటవీలోనే పర్యటకులను సఫారిలో నల్లమల అందాలను వన్యప్రాణులను చూపించడం జరుగుతుంది. సాయంత్రం 4గంటల నుంచి 6గంటల వరకు మరో సారి నల్లమల అందాలను చూపిస్తారు. ఏకో టూరిజం ద్వారా ప్రతి నెల అటవీ శాఖకు ఆదాయం రూ.6లక్షల నుంచి రూ.7లక్షల వరకు వస్తున్నట్లు అటవీశాఖ అధికారుల గణంకాలు తెలుపుతు న్నాయి. ఇందులో పనిచేసే సిబ్బందికి దాదాపుగా 30మందికి పైగా జీతాలు చెల్లించనున్నారు. రాత్రివేళ బస చేసే పర్యటకులకు బోజనం సౌకర్యాలు అన్ని ఏర్పాట్లు అటవీశాఖ అధికారులు చూసు కుంటారు. పర్యటకులకు నల్లమల అందాలను తిలకించేందుకు అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేసిన వెబ్ సైట్ ఎన్ఎస్టిఆర్.కామ్.ఇన్ పర్యటకులు అంతర్జాలంలో వివరాలు ఉంటాయి. అసక్తి గల పర్యటకులు ముందస్తుగానే ఆన్లైన్లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని అటవీశాఖ అధికారులు తెలియజేశారు.

● వివరాలు 2లో

నల్లమల అందాలలో అటవీశాఖ ఆద్వర్యంలో గత కొన్ని సంవత్సరాల నుంచి పర్యటకులకు అందుబాటులోకి ఏకోటూరిజంను తీసుకోని వచ్చారు. నల్లమల వన్యప్రాణి అటవీ ప్రాంతంలో శ్రీశైలం, నాగార్జునసాగర్ పెద్ద పులుల అభయారణ్యంలో గత మూడు నెలల నుంచి పెద్దపులుల కలయికతో జన సంచారం లేకుండా అటవీశాఖ అధికారులు కఠినమైన నిబందనలను అమలు చేశారు. ఇందులో భాగంగానే ఆత్మకూరు అటవీ డివిజన్ పరిధిలోని బైర్లూటి ఏకోటూరిజంను నిలిపివేశారు. అక్టోబర్ 1వతేది నుంచి పర్యటకులకు కనువిందు చేసే విదంగా కొత్త హంగులతో ఏకో టూరిజంను మళ్లీ పునప్రారంభం కానుంది.

నేడు నంద్యాలలో.. పొలిటికల్ యాక్షన్..
కమిటీ సమావేశం

- బనగానపల్లెకు చేరుకున్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు

బనగానపల్లెరూరల్,సెప్టెంబర్29,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ నంద్యాల జిల్లా కేంద్రంలో శనివారం జరగబోయే టీడీపీ పొలిటికల్ యాక్షన్ కమిటీ సమావేశానికి హాజరయ్యేందుకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చెన్నాయుడు శుక్రవారం సాయంకాలం బనగానపల్లె పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్రెడ్డి స్వగృహానికి చేరుకున్నారు. ఇందులో భాగంగా ఆయన శనివారం జగబోయే సభ గురించి మాజీ ఎమ్మెలే ్య బీసీతో చర్చించారు. అనంతరం ఆయన టీడీపీ కార్యాలయ ఆవరణంలో బస చేశారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె నియోజకవర్గం ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం,టీడీపీ యువనాయకులు కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి,టీడీపీ పట్టణ అధ్య క్షులు దూదేకుల ఖాసీంబాబు,నుసి విష్ణువర్ధన్రెడ్డి,వెల్కం ఫోటోస్టూడియో అల్తాఫ్,ఆర్.వి.రమణ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నిద్రావస్థలో వైద్యశాఖ..!

(తరువాయి) ఇక బయో కెమిస్టు, మైక్రో బయాలజిస్ ్టలు కూడా అదే పరిస్థితి. తాజాగా ఆరోగ్యశ్రీ కి సంబంధించిన కేసులలో ల్యాబ్ రిపోర్టులలో పెతాలజిస్ట్ కన్ఫర్మేషన్ తప్పనిసరిగా నిర్ణయించారు. అయినప్పటికీ ఎక్కడ కూడా పెథాలజిస్టులను పెట్టుకోలేదు. వారి డిజిటల్ సిగ్నేచర్‌తోనే పని చేస్తున్నారు. ఇలాంటి టెస్టులన్నీ క్వాలిఫైడ్ టెక్నీషియన్ చేసినా కొంతవరకు వాస్తవం ఉండే అవకాశం ఉంది. కానీ చాలా ల్యాబోరేటరీ లలో ల్యాబ్ టెక్నీషియన్‌ల వద్ద పని నేర్చుకున్న హెల్పర్లు ఆ టెస్టులు చేసేస్తున్నారు. దీంతో రోగం ఉన్న లేనట్లే... లేకపోయినా ఉన్నట్లే... అంతేగాక రోగ తీవ్రత కూడా ఎక్కువ.. తక్కువ ఇస్తూ రోగుల ప్రాణాలతో ఆడుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా స్కాన్ సెంటర్ల పరిస్థితి మరో విధంగా ఉంటుంది స్కాన్ సెంటర్లలో రేడియాలజిస్ట్ కచ్చితంగా ఉండాలి. కానీ రేడియాలజిస్ట్ ఉన్న స్కానింగ్ సెంటర్లు చాలా తక్కువ. కొన్నిచోట్ల హెల్పర్లు స్కానింగ్ చేసేస్తున్నారు. అన్నిటికీ మించి స్కాన్ సెంటర్ గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చెప్పడమే ప్రధాన ఆదాయ వనరుగా ఉంది.

గతంలో ఈ ల్యాబ్ సెంటర్లను, స్కానింగ్ సెంటర్లను డీఎంహెచ్ఓ కార్యాలయం లోని డెమో విభాగం తనిఖీలు చేసేది. ఆ విభాగంలో ఉన్న హెల్త్ ఎడ్యుకేటర్లు ఇతర అధికా రులు ల్యాబ్లు, స్కాన్ సెంటర్‌లపై తనిఖీలు చేసేవారు. గతంలో ప్రకాశరావు అనే డెమో అధికారి ఉన్నంతవరకు కొంత వరకు ఈ లేబరేట రీలు స్కాన్ సెంటర్లు తనిఖీలు జరిగినట్లు సమా చారం. ఆ తరువాత డెమో సెక్షన్ ల్యాబ్లు మాకు సంబంధం లేదు. మేము కేవలం స్కానింగ్ సెంటర్లు మాత్రమే తనిఖీలు చేస్తాం అని విభజన చేసినట్లు తెలుస్తోంది. దీంతో ఎన్ని లేబరేటరీలు పనిచేస్తున్నాయి అక్కడ నిపుణులైన టెక్నీషియన్లు ఉన్నారా ? లేరా అనే విషయం పరిశీలించే అధికారే లేరు. ఇక స్కాన్ సెంటర్ల విషయానికొస్తే కూడా అక్కడ రేడియాలజిస్టులు క్వాలిఫై ఉన్నారా ? నాన్ క్వాలిఫైడ్ ఉన్నారా అన్న విషయాలపై స్పష్టత రావడం లేదు. డెమో విభాగం ఇప్పటి వరకు ఎన్ని స్కాన్ సెంటర్లపై కేసులు నమోదు చేశారు అన్న విషయంలో కూడా అధికారులు వివరాలు ఇవ్వలేని పరిస్థితి. ల్యాబ్‌లు, స్కాన్ సెంటర్లను ఆకస్మిక తనిఖీ చేసి అందులో ఉన్న టెక్నీషియన్ల క్వాలిఫికేషన్ చెక్ చేయడంతో పాటు ఇతర అనుమతులు ఉన్నాయా లేవా అని పరిశీలిస్తే ప్రజల ఆరోగ్యాన్ని కాపాడిన వారవుతారు. పర్యవేక్షణ చేస్తే మంచి మెడికల్ రిపోర్టులు రావడంతో సరైన వైద్యం అంది జిల్లా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు.

వివరణ... : జిల్లాలో మెడికల్ ల్యాబ్‌ల తనిఖీలకు తాజాగా మెడికల్ ఆఫీసర్లను ఏర్పాటు చేశామని జిల్లా వైద్యశాఖ అధికారి డా.రామ గిడ్డయ్య తెలి పారు. గతంలో డెమో (మాస్ మీడియా) విభాగం ఈ తనిఖీలు చేసినప్పటికీ వారికి ఇతర పనుల ఒత్తిడి కారణంగా వారు స్కాన్ సెంటర్‌ల వరకే పరిమితం అయ్యారని... ఇతర తనిఖీల కోసం ఆయా పరిధిలోని మెడికల్ ఆఫీసర్లకు బాధ్యతలు అప్పగించామన్నారు. ఇక పెథాలజిస్ట్, బయో కెమిస్ట్, మైక్రో బయాలజిస్ట్, రేడియాలజిస్ట్‌లు లేని సెంటర్ల విషయంలో తనిఖీలు నిర్వహించి వారికి నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇక్కడ ఇంకో విచిత్రం చోటుచేసుకుంది సదరు లేబరేటరీల తనిఖీలకు సంబంధించి మెడికల్ ఆఫీసర్లకు ఆదేశాలు ఇచ్చారు. అయితే వారందరూ జగనన్న సురక్ష పనులతో బిజీగా ఉండి ఇప్పటివరకు తనిఖీ వైపు కన్నెత్తి కూడా చూడలేదు. అంటే కొన్ని సంవత్సరాలుగా ల్యాబ్‌లు తనిఖీలు లేకుండా పనిచేస్తున్నాయని వైద్య శాఖ ఉద్యోగులు చర్చించుకుంటున్నారు.

నల్లమలలో పర్యటకులకు ఏకోటూరిజం

(తరువాయి) ఈ విషయంపై నాగులూటి రేంజర్ దొరస్వామి ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. వన్యప్రాణి అటవీ డివిజన్ పరిధిలో పర్యటకులకు కనువిందు చేసే విదంగా నల్లమల అందాలను తిలకించేందుకు వచ్చే నెల 1వతేది నుంచి మళ్లీ ఏకోటూరిజం ప్రారంభించేందుకు వన్యప్రాణి విభాగం డిప్యూటి డైరెక్టర్ అలాన్‌చాంగ్ టేరాన్ ఆదేశాలతో పునప్రారంభం జరుగుతుందని తెలియజేశారు. పర్యటకుల అందరికి మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా అటవీశాఖ అదికారులు ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు తెలిపారు. ప్రత్యేక కాటేజిలతో 24గంటలు ఉండే పర్యటకులకు జంగిల్ సఫారి ద్వారా నల్లమలలో ఉండే వన్యప్రానులను చూసే విదంగా అటవీశాఖ అధికారులు చోరవ తీసుకున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పర్యటకులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

చిన్నతుంబళంపై పాలకుల చిన్నచూపు

పెద్దకడబూరు,సెప్టెంబర్ 29,ప్రభాతవార్త: మండల కేంద్రం పెద్దకడబూరు తరువాత పెద్దపంచాయతీ అయిన చిన్నతుంబళంపై అధికారులు,పాలకులు చిన్నచూపు చూస్తున్నారని డ్రైనేజీలు నిండి బిసి కాలనీలో గత ఇరవై రోజులుగా మురుగునీరు రోడ్డపై పారుతూ దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నాపంచాయతీ కార్యదర్శి కానీ,సర్పంచ్ కానీ పట్టించుకోవడం లేదని తమ గ్రామంపై పాకులకు చిన్నచూపు ఎందుకని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.ఓట్లకోసం పోటీపడి వచ్చే రాజకీయ నాయకులు తమగ్రామంలోని బిసి కాలనీ మురుగునీటితో నిండిపోయి ఆవస్థలు పడుతున్నా పట్టించుకోరా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అదే మురుగునీటిలో తాగునీటి పైప్‌లైన్ ఉండడం వలన ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉన్నా ప్రజా ఆరోగ్యాన్ని గాలికి వదిలేశారంటూ కాలనీ వాసులు మండిపడుతున్నారు. గ్రామంలో పారిశుధ్యం లోపించినా ఇక్కడ పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి అయ్యప్పరెడ్డికి పలుమార్లు చెప్పినా చీమకుట్టినట్లు కూడా లేదని అలాంటి వ్యక్తిని తక్షణమే విధులనుండి సస్పెండ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేశారు.ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే హెల్త్ సెంటర్ చుట్టూకూడా చెత్తాచెదారం నిండి అక్కడ పందులు స్వైరవిహారం చేస్తూ దుర్వాసన వస్తున్నా పట్టించుకునే నాధుడే లేడన్నారు.టిడిపి మద్దతుతో సర్పంచ్‌గా గెలిచిన మాల బసమ్మ వయోభారంతో ప్రజలకు అందుబాటులో లేకుండా పోయిందని అన్నీ చూసుకుంటానని చెప్పిన సర్పంచ్ తమ్ముడు మల్లికార్జున అనారోగ్యంతో మృతి చెందడంతో తమ సమస్యను ఎవరితో చెప్పుకోవాలో తెలియదని గ్రామస్తులు అసహన ం వ్యక్తం చేస్తున్నారు.తమ గ్రామ ప్రజలు ఏమిపాపం చేశామో తెలియదు కానీ సమస్యల వలయంలో చుట్టుకున్నామని పలువురు వాపోయారు,గ్రామంలో వైసిపి ఎంపిటిసిలు ఇద్దరు ఉన్నా వారికి చెబితే తాము పనులు చేయడానికి సిద్ధంగా ఉన్నామని అయితే సర్పంచ్‌లు అడ్డుకుంటున్నట్లు తెలిపినట్లు చెప్పారు.సర్పంచ్ వద్ద సమస్యలు మొరపెట్టుకుంటే తమకు అధికారం లేదని పనులు చేయడానికి తమవద్ద నిధులు కూడా లేవని అంటున్నట్లు తెలిపారు.సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక గ్రామస్తులు మధనపడుతున్నారు.గ్రామంలో బిసి కాలనీ కాకుండా ఏ కాలనీకి వెళ్ళినా సమస్యలు స్వాగతం పలుకుతున్నాయన్నారు.ఇప్పటికైనా ఎంపిపి, ఎంఎల్ఏ స్పందించి తమ గ్రామ సమస్యలు పరష్కరించాలని గ్రామ ప్రజలు కోరారు.

మాయమాటలతో కాలయాపన..సిపిఐ

ఎమ్మిగనూరు క్రైం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:

టిడ్కో గృహాలలో లబ్దిదారులను చేర్చడంలో మునిసిపల్ కమీషనర్ అబద్దాలు, మాయ మాటలతో కాలయాపన చేస్తున్నాడని సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో గూడు లేని పేదవాడికి గూడు కల్పించాలని లక్ష్యంతో గత టిడిపి ప్రభుత్వం టిడ్కో గృహాలు నిర్మిస్తే, ప్రస్తుత వైసిపి ప్రభుత్వ హయంలో వాటిని పేదలకు పంచడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని, పైగా ఆ గృహాలకు మౌలిక సదుపాయలు కల్పించకుండా మునిసిపల్ కమిషనర్ అబద్దాల మాటలతో కాలయాపనతో అధికార పార్టీ నాయకులకు అడుగులకు మడుగులు ఒత్తుతో మునిసిపల్ పరిపాలను కొనసాగిస్తున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ఇప్పటికైనా టిడ్కో గృహాలకు తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించి లబ్దిదారులను చేర్చాలని లేని పక్షంలో మునిసిపల్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేపడుతామని హెచ్చరించారు.

గుండె సమస్యల పై అలసత్వం వద్దు

– ఎంపి డాక్టర్ సంజీవ్ కుమార్

కర్నూలుకలెక్టరేట్,సెప్టెంబర్29,ప్రభాతవార్త: వరల్డ్ హార్ట్ డేను పురస్కరించుకుని శుక్రవారం కర్నూలు కిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో జర్నలిస్ట్‌లకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.సమాచార పౌరసంబంధాల శాఖ సంయుక్త సహకారంతో డీపీఆర్వో కార్యాలయంలో జర్నలిస్ట్‌లకు ఉచితంగా బీపీ,షుగర్, ఈసీజీ, 2డీ ఎకో పరీక్షలు ఉచితంగా చేయడంతోపాటు వాటికి సంబంధించిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముందు వరల్డ్ హార్ట్ డేను పురస్కరించుకుని రాజ్‌విహార్ సెంటర్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు 2కే వాక్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపి డాక్టర్ సంజీవ్‌కుమార్,డాక్టర్ ఆదిమూలపు సతీష్,17వ వార్డు కార్పొరేటర్ పద్మాలత,డాక్టర్ కేవీ సుబ్బారెడ్డి,డాక్టర్ పి.నాగేంద్రప్రసాద్,కార్డియాలజిస్ట్ డాక్టర్ సునీల్ కుమార్,కిమ్ ్స ఆసుపత్రి చీఫ్,డిప్యూటీ జనరల్ మేనేజర్ ఆనంద్ కుమార్,మేనేజర్ కె.ఎం.బాషా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపి డాక్టర్ సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ మారుతున్న జీవనశైలికి తగ్గట్లుగా ఆహార అలవాట్లను మార్చుకోవాలని, నిరంతరం పనిచేస్తున్న గుండె కోసం ప్రతిరోజు గంట సమయాన్ని కేటాయించి నడక,వ్యాయామం చేయాలని తెలిపారు..ఈ కార్యక్రమం సమాచార పౌరసంబంధాల శాఖ అధికారుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

పంచాయతీలో ఎక్కడ నీటి సమస్య ఉందో భూమా కిషోర్‌రెడ్డి నిరూపించాలి

చాగలమర్రి,సెప్టెంబర్29,ప్రభాతవార్త: చాగలమర్రి మండలంలోని డీవనిపెంట పంచాయతీ పరిధిలో నీటి సమస్య ఎక్కడ ఉందో ఆళ్లగడ్డ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ భూమా కిషోర్‌రెడ్డి నిరూపించాలని డీవనిపెంట పంచాయతీ సర్పంచ్ రేనాటి బాలీశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.బుధవారం పల్లెనిద్రలో భాగంగా కొత్తపల్లె గ్రామానికి వచ్చిన భూమా కిషోర్‌రెడ్డి అక్కడ నీటి సమస్య ఉందని తెలపడం విడ్డూరంగా ఉందన్నారు.నలుగురిని వెంట వేసుకుని బజారమ్మడిపోయి వస్తే ఏమి అభివృద్ధి కనపడుతుందని ఆయన విమర్శించారు.డీవనిపెంట గ్రామంలో ఎక్కడైనా నీటి సమస్య ఉందని నిరూపిస్తే తాను దేనికైనా సిద్ధమేనన్నారు.ఊరికి పల్లెనిద్రకు వచ్చేటప్పుడు రూ.20వేలు ఖర్చు పెట్టుకుంటూ తిరుగుతున్న భూమా కిషోర్‌రెడ్డికి అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు.ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డిని,పెద్దాయన గంగుల ప్రభాకర్‌రెడ్డిని విమర్శించే స్థాయి నీదికాదన్నారు.గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పంచాయతీకి రూ.15లక్షలు వెంటనే మంజూరు చేయించడం జరిగిందన్నారు.అలాగే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం కింద మరో రూ.5లక్షలు కూడా వచ్చిందని ఎస్సీకాలనీలో త్వరలోనే సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నమన్నారు.నిర్మాణం చేపట్టేందుకు ఇప్పటికే అక్కడ మెటీరియల్ తోలడం జరిగిందని అని వాటిని చూడకుండా అక్కడేదో బురద ఉంది ఇక్కడేందో సమస ్య ఉందని వాగడం సమజసం కాదన్నారు.ఏ గ్రామానికి వెళ్లినా ముందు ఆ గ్రామ పరిస్థితులు తెలుసుకోని మాట్లాడాలని ఆయన హితవు పలికారు.

మొక్కల పై ప్రత్యేక దృష్టిని సారించండి

ఉయ్యాలవాడ,సెప్టెంబర్29,ప్రభాతవార్త:

మొక్కలు,పండ్ల తోటల పై ప్రత్యేక దృష్టిని సారించాలని అంబుడ్స్‌పర్సన్ డాక్టర్ సురేంద్ర కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి గ్రామంలో హౌసింగ్ లేఔట్‌లో అవెన్యూ న్యూప్లాంటేషన్ మొక్కలను,కొబ్బరి మొక్కలను ఆయన పరిశీలించడం జరిగింది.అలాగే పెద్దయమ్మనూరు గ్రామంలో డ్రాగన్ ఫ్రూట్స్ మొక్కలను పరిశీలించారు.అనంతరం ఎఫ్‌లు,టీఏలతో మీటింగ్ నిర్వహించి మీటింగ్‌లో పని అడిగిన వారందరికి పనులు చూపించాలని వారందరికి సరైన కొలతలు ఇచ్చి సరైన సమయానికి పనికి వచ్చేలా చూసుకోవాలని పనికి వచ్చినవారందరిని సమానంగా చూసుకోవాలని వారితో పనిచేయించుకోవాలని ఎఫ్‌లు,టీఏలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఉమామహేశ్వరరావు,ఏపీవో రవిప్రకాష్ పాల్గొన్నారు.

గోనెగండ్లలో స్వచ్ఛత కై నా వంతు కర్తవ్యం కార్యక్రమం

గోనెగండ్ల సెప్టెంబరు 29 ప్రభాతవార్త :

స్వచ్ఛమైన ఆరోగ్యవంతమైన నూతన భాతరదేశ నిర్మాణం కొరకు ఈనెల 15 సెప్టెంబరు నుండి అక్టోబరు 02వ తేదీన జాతిపిత మహాత్మ గాంధీ జయంతి రోజున ముగియు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత కై నా వంతు కృషి ఉద్యమములో నా వంతు కర్తవ్యం కార్యక్రమం ఎంపీడీవో నాగేష్,సర్పంచ్ పి.హైమావతి,పంచాయతీ కార్యదర్శి సతీష్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛత కై నావంతు కృషి ఉద్యమంలో విద్యార్థులతో మనహారం నిర్వహించారు. పుర్వవీదులలో ర్యాలీ నిర్వహించారు.విద్యార్థులతో స్లోగాన్ చేపిస్తూ నావంతు కర్తవ్యం మనసా కర్మణా నిర్వహిస్తానని,నాగరంలోని ఇండ్లు అన్ని రకాల కార్యాలయాలు, వీదులలో, పరిసరాలలో, ఇంటి ముందు నీటి కుంటలు నిలువా ఉంచ్చారాదని అన్నారు.ఇంటి ముందు రోడ్లపై చెత్త వేయరాదని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.వ్యక్తిగత మురుగుదొడ్లు నిర్మించుకోవాలని,మూత్రవిస్జనకు బయటకు వేలరాదని వారికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలని అవగాహన కల్పిస్తానని తద్వారా ఓడిఎఫ్ కు కృషి చేస్తానని వారు తెలిపారు. అడ్వకేట్స్ చంద్రశేఖర్,వెంకటేశ్వర్లు,మదీనా,సచివాలయ ఉద్యోగులు వీరుపక్షయ్య,రంగస్వామి,మలాంగ్,విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

నంద్యాల క్రైం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:

పేదింటి మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని స్వయం సమృద్ధి సాధించి తమ కాళ్ళపై తాము నిలబడేందుకు తమవంతుగా శిల్పా మహిళా సహకార్ బ్యాంకు ద్వారా రుణాలు అందిస్తున్నామని మహిళ సహకార్ బ్యాంకు చైర ్మన్ నాగినిరెడ్డి తెలిపారు. శుక్రవారం సహకార్ బ్యాంకు చైర్మన్ అధ్వర్యంలో 120 మంది మహిళలకు రూ.15.50 లక్షల రుణాలు పంపిణి చేశారు. ఈసందర్భంగా నాగినిరెడ్డి మాట్లాడుతూ శిల్పా మహిళా సహకార్ బ్యాంకు కేవలం మహిళల అభివృద్ధి కోసమే ఏర్పాటు చేశామన్నారు. తక్కువ వడ్డితో రుణాలు అందజేయడం జరుగుతుందని ఇందులో ఆర్థికస్వాలంబన కోసం ఏర్పాటు చేయలేదని తెలిపారు. సమాజం అభివృద్ధి సాధించినట్లు అవుతుందన్నారు. రుణాలు పొందిన మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మహిళా సహకార్ బ్యాంకు డైరెక్టరు పూర్ణిమ, మేనేజర్ హరిలీలా సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా నియామకం

బనగానపల్లె,సెప్టెంబర్29,ప్రభాతవార్త: వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా బనగానపల్లె పట్టణానికి చెందిన భారత కమ్యూనిస్ట్ పార్టీ సీనియర్ నాయకులు జి.సంజీవులు ఎన్నుకో బడ్డారు. ఈనెల 25,26,27 తేదిల్లో బాపట్లలో జరిగిన రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం సమావేశాల్లో జి.సంజీవులును ఎన్నుకోవడం జరిగింది.సంజీవులు 1983 సంవత్సరం భారత కమ్యూనిస్ట్ పార్టీలో చేరి అనేక ఉద్యమాల్లో పాల్గొని పార్టీలో ప్రత్యేక స్తానం సంపాదించారు.ముఖ్యంగా మద్దికెర మండలంలో భూస్వాముల దగ్గర ఉన్నా మిగులు భూములు పేదలకు పంచి ఇచ్చే ఉద్యమంలో క్రియాశీలకంగా వ్యవహరించారు.1983 నుంచి 2023 వరకు భారత కమ్యూనిస్ట్ పార్టీలో పేదలపక్షాన జరిగిన అనేక ఉద్యమాల్లో పాల్గొని ఇటు పార్టీలో అటు పేద ప్రజల్లో నిస్వార్థమైన నాయకుడిగా పేరు గడించారు. సంజీవులు సేవలను గుర్తించి భారత కమ్యూనిస్ట్ పార్టీ సీపీఐ జిల్లా కమిటీ సభ్యులుగా,వ్యవసాయ జిల్లా ఉపాధ్యక్షులుగా పదవులు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సంజీవులు మాట్లాడుతూ తనకు పదవి రావడానికి సహకరించిన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జెల్లి విల్సన్,రాష్ట్ర ప్రధాన కార ్యదర్శి ఆవుల శేఖర్,రాష్ట్ర సహాయ కార్యదర్శి కేశవరెడ్డి,సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి రంగనాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ రైతుల సమస్యల పై రాజీలేని పోరాటం చేస్తామని ఆయన పేర్కొన్నారు.

ఎస్‌బి-2 సిఐగా సూర్యమౌలి

నంద్యాల క్రైం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త: జిల్లా స్పెషల్ బ్రాంచి-2 ఇన్‌సె ్పక్టర్ సిఐ సూర్యమౌలి శుక్రవారం పదవిబాధ్యతలు చేపట్టారు. ముందుగా జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. సిఐ సూర్యమౌలి, సొంత గ్రామం శ్రీకాకుళం జిల్లా. ఆయన 2009లో ఎస్ఐ హోదాలో పోలీస్‌శాఖలో చేరారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో నంద్యాల త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ నందు ఎస్ఐగా చేశారు. అనంతరం నందవరం, మహానంది, నంద్యాల త్రీటౌన్, నంద్యాల జిల్లా స్పెషల్ బ్రాంచి ఎస్ఐ, శిరివెళ్లలో ఎస్ఐగా పనిచేసిన ప్రతి పోలీస్‌స్టేషన్ నందు ప్రజల నుంచి మంచి పేరు ప్రఖ్యాతులు సాధించుకున్నారు. సాధారణ పదోన్నతుల్లో భాగంగా పదోన్నతి పొంది స్పెషల్ బ్రాంచి ఎస్బీ-2గా బాధ్యతలు చేపట్టారు.

నరేంద్రమోధీ జన్మదిన వారోత్సవాలు

కర్నూలు విద్య, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త: ప్రధాన మంత్రి శ్రీ నరేంద్రమోధీ జన్మదిన వారోత ్సవాల సందర ్భంగా కర్నూలు నగరంలోని రెడ్‌క్రాస్ నందు శక్రవారం రక్తదానశిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమం సందర ్భంగా అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ రంగస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాళింగి నరసింహా వర్మ, రాష్ట్ర బిజెపి సెల్‌కన్వీనర్ సందడి సుధాకర్‌లు మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రపంచ దేశాలన్ని భారతదేశంవైపు చూస్తున్నాయన్నారు. ప్రధాని నరేంద్రమోధీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. ఈరక్తదాన శిబిరంలో మహిమోర్చా జిల్లా అధ్యక్షురాలు మాలతీ, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌కుమార్, బిజెపి నాయకులు శింగం సోమశేఖర్‌రెడ్డి, జిల్లా బిజెపి కార్యదర్శులు సూర్యకుమార్, మహిళా మోర్చా రా ష్ట్ర కార్యదర్శి గీతామాధురి, జిల్లా ఎస్సీమోర్చా అధ్యక్షులు శ్రీనివాసులు, కటికే ప్రసాద్, సాయిప్రదీప్, హరిప్రసాద్, మధుసూదన్‌గౌడ్, మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

పిచ్చిమొక్కలు తొలగింపు

బండిఆత్మకూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త: మండలంలోని జిసిపాలెం గ్రామంలో ఉప సర్పంచ్ లింగారెడ్డి, పంచాయితీ కార్యదర్శి సునీత అధ్వర్యంలో గ్రామంలోని రోడ్లకిరువైపుల పిచ్చిమొక్కలను తొలంచారు. పరిసరాల పరిశు భ్రంగా ఉంచుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. రోడ్లకిరువైపుల పిచ్చిమొక్కలు ఉండడంతో గ్రామస్థులకు ఇబ్బందికరంగా మారండంతో వాటిని తొలగించి గడ్డిమందును స్ప్రేచేయడం జరిగిందన్నారు.

జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

– ఏ కోడూరులో మెగా ఆరోగ్యశిబిరం

బండిఆత్మకూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త: మండలంలోని ఏ కోడూరు గ్రామంలోని ఎంపియూపి స్కూల్ నందు జగనన్న ఆరోగ్యసురక్ష మెగాశిబిరం ఏర్పాటు చేస్తున్నామని మండలంలోని ప్రజలందరు జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాని డాక్టర్లు భావన, దినేష్, కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. ఇప్పటి వరకు గ్రామాల్లో జగనన్న ఆరోగ్యసురక్ష ద్వారా వైద్యపరీక్షలు వందశాతం పూర్తి అయ్యాయని తెలిపారు ఈమెడికల్ క్యాంపు నందు 10 సంవత ్సరాల లోపు వారికి హిమోగ్లోబిన్ టెస్టు 18 సంవత ్సరాలు పైబడిన వారికి బిపి, షుగర్ వంటి పరీక్షలతో పాటు పలు రకాల వైద్యపరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఏమైనా దీర్ఘకాలిక జబ్బులు ఉంటే నంద్యాల ప్రభుత్వాసుపత్రికి పంపుతామని తెలిపారు. చిన్న చిన్న జబ్బులకు అక్కడే వైద్యం అందిస్తామన్నారు. ఈమెడికల్ క్యాంపు ఏర్పాట్లను ఎంపిడిఓ వాసుదేవగుప్తా పరిశీలించారు. మెడికల్ క్యాంపుకు కావాల్సిన మందులు ఏర్పాటు గురించి అక్కడున ్న డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. వైద్యసిబ్బంది, పంచాయితీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

రైతులు ఈకేవైసి తప్పనిసరిగా చేయించుకోవాలి

వెల్దుర్తి,సెప్టెంబర్29,ప్రభాతవార్త

రైతులు పంట నమోదుతో పాటు ఈకేవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి(ఏఓ)అక్బర్‌బాష తెలిపారు.మండలంలోని సూదేపల్లి,రత్నాపలి ్ల,యల్.నగరం గ్రామాల్లోని ఆర్‌బికెలను శుక్రవారం ఏఓ ఆకస్మిక తనిఖీ చేశారు.రికార్డులు పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో ఆయన స్వయంగా ఈకేవైసి చేయించారు.ఒకవేళ దూరప్రాంతాల్లో ఉన్నట్లయితే ఆ రైతులు ఈకేవైసిని ఆర్‌బికె సిబ్బందికి ఓటిపి ద్వార తెలియజేవచ్చన్నారు.పంట నమోదు,ఈకేవైసి చేయించుకోని రైతులకు ప్రభుత్వం వ్యవసాయానికి సంబంధించి అందించే సంక్షేమపథకాలు అందవన్నారు.ఈ కార్యక్రమంలో ఏఓ అక్బర్‌బాష,ఆర్‌బికె సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు గ్రహీత సుబ్రహ్మణ్యంకు సన్మానం

బనగానపల్లెరూరల్,సెప్టెంబర్29,ప్రభాతవార్త:

ఇటీవలే రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు పొందిన పారిశుద్ధ్య కార్మికుడు సుబ్రహ్మణ్యంను శుక్రవారం బనగానపల్లె మండల అభివృద్ధి అధికారి ఏ.శివరామయ్య,గ్రామ పంచాయతీ ఈవో ఖలీల్‌బాషా,మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ,ఉపసర్పంచ్ బురానుద్దీన్,పట్టణంలోని పలు వార్డులకు చెందిన సభ్యుల ఆధ్వర్యంలో సుబ్రహ్మణ ్యంను పూలమాలలతో శాలువ కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఎంపిడివో శివరామయ్య మాట్లాడుతూ ఇటీవలే జగనన్న స్వచ్ఛసంకల్పం కార్యక్రమంలో గ్రామీణ,పట్టణ,నగర ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించడంలో బనగానపల్లె మొదటిస్థానంలో నిలిచిందని ఎంపిడివో శివరామయ్య తెలియజేశారు.ఈ మేరకు ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఇప్పటికే మేజర్ గ్రామపంచాయతీలన్ని మున్సిపాలిటీలుగా మారడం జరిగిందన్నారు.ఇందులో భాగంగా బనగానపల్లె మాత్రమే మేజర్ గ్రామ పంచాయతీగా ఉందని ఈ గ్రామ పంచాయతీని పరిశీలించేందుకు వచ్చిన పరిశీలకులు బస చేయడానికి తగిన ఏర్పాట్లు చేస్తామని చెప్పినప్పటికి వారు ఏమి అవసరంలేదని బనగానపల్లెను పరిశీలించడం జరిగిందన్నారు.అదే విధంగా మన గ్రామ పంచాయతీకి రాష్ట్రస్థాయిలోనే కాకుండా జాతీయస్థాయిలో కూడా అవార్డు వచ్చే అవకాశం ఉందని ఆయన తెలియజేశారు.అలాగే ఈ అవార్డు సుబ్రహ్మణ్యంకు రావడం మాకు చాలా ఆనందంగా ఉందని ఆయన తెలియజేశారు.అలాగే ఈ అవార్డు రావడానికి పారిశుద్ధ్య సిబ్బంది కృషి ఎంతో ఉందని ఆయన కొనియాడారు.అలాగే వార్డుమెంబర్లు మాట్లాడుతూ బనగానపల్లె పట్టణాన్ని స్తానిక ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సహకారంతో అభివృద్ధి పథంలో ముందుకు పోవడం జరుగుతుందన్నారు.అలాగే పట్టణంలోని స్తానిక గెస్ట్‌హౌస్ నుంచి జీఎం టాకీస్ వరకు రోడ్డు వెడల్పు పనులు

పట్టణంలో విచ్చల విడగా ప్రభుత్వ స్థలాలు కబ్జాలు అమ్మకాలు

-పన్నులు కట్టించుకుంటున్న మున్సిపల్ అధికారు
-రిజిష్టర్ల ఆధారంగా పన్నులు కట్టించుకుంటాం కమీషనర్

నందికొట్కూరు,సెప్టెంబర్ 29,ప్రభాతవార్త: మున్సిపాల్టి ఏర్పడ్డాక పట్టణంలో ప్రభుత్వ స్థలాలు విచ్చల విడిగా కబ్జాలు చేసి లక్షల రూపాయలకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్న పట్టించుకునే వారే లేరనే విమర్శలు వినిపిస్తూన్నాయి. శుక్రవారం స్తానిక జైకిసాన్ పార్కులో జరిగిన మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో 12వ వార్డు కౌన్సిలర్ లాలు వరప్రసాద్ మారుతినగర్‌లో సర్వే నెంబర్ 812/ఎలో 15 సెంట్లను టిడిపి నాయకుడు, సర్వే నెంబర్ 812/బిలో 15సెంట్ల ప్రభుత్వ భూమిని ఓ మహిళా కబ్జా చేశారని వాటికి మున్సిపల్ అధికారులు పన్నులు కట్టించుకున్నారని ఆధారాలతో సమావేశంలో వివరించారు. దీనిపై మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి స్పంధిస్తూ అధికారులు చేస్తున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తు ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసి నకిలీ పత్రాలతో వస్తే పన్నులు ఎలా కట్టించు కుంటారని, దీనిని పరిశీలించరా అంటు ఇలా ఎవరు పడితే వారు ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే పన్నులు కట్టించు కుంటారా అని ఆయన ప్రశ్నించారు.కబ్జా స్థలాలలో అక్రమంగా దుకాణాలు నిర్మిస్తున్నారని తెలిపిన ఎవరు పట్టించుకోలేదని కౌన్సిలర్ ఆరోపించారు. మున్సిపల్ కమీషనర్ కిషోర్ మాట్లాడుతు రిజిష్టర్ పత్రాల ఆధారంగా పన్నులు కట్టించుకుంటామని, వాటిని పరిశీలించాల్సిన భాధ్యత రిజిష్టర్ కార్యాలయం, రెవెన్యూ అధికారులు చూడాల్సి ఉంటుందన్నారు. నెలనెల ప్రజా సమస్యల పరిష్కారానికై జరిగే సమావేశానికి ప్రాధాన్యత కలిగిన అధికారులు హాజరు కావడంలేదని, సమస్యలు ఎవరికి చెప్పాలని సభ్యులు మండిపడ్డారు. సమావేశం నిర్వహాణ సమయంలో హాజరైన వారు సంతకాలు చేసే రిజిష్టర్‌లో తన హోదా పేరు రాయలేదని కో-ఆప్సన్ సభ్యుడు ఏకంగా రిజిష్టర్‌ను తన చంకలో పెట్టుకొని ఇవ్వకుండా కూర్చోన్నాడు. అనంతరం పలువురు సభ్యులు తమ వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేను సైతం ... చంద్రబాబు కోసం సంతకాల సేకరణ

పగిడ్యాల, సెప్టంబరు 29, ప్రభాతవార్త : మండల కేంద్రమైన పగిడ్యాల బస్టాండులో నేను సైతం చంద్రబాబు కోసం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని శుక్రవారం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బొగ్గుల దామోదరెడ్డి, పుల్యాల వాసురెడ్డి శ్రీకారం చుట్టారు. బస్టాండులో సంతకాల కోసం బోర్డును ఏర్పాటు చేశారు. రైతులు, రైతు కూలీలు, విద్యార్థులు మహిళలతోపాటు అన్నివర్గాల ప్రజలు ఏర్పాటు చేసిన బోర్డుపై సంతకాలు చేశారు. చంద్రబాబుకు మద్దతుగా సిఎం జగన్మోహన్‌రెడ్డి విదానానికి వ్యతిరేకంగా సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కిల్‌డెవలప్‌మెంట్ స్కాంలో ఎఫ్ఐఆర్‌లో మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టుచేయడం అప్రజాస్వామికమనీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజల నుండి వస్తున్న ప్రజాదరణ, అదేవిధంగా చంద్రబాబు రాష్ట్రపర్యటకు ప్రజల నుండి వస్తున్న ప్రజావెళ్ళువనుచూసి ఓర్వలేక రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అక్రమకేసులు బనాయిస్తున్నారన్నారు.ప్రశ్నించేగొంతుకలను సిఎం నొక్కివేస్తూ ఒక నియంతగా వ్యవహరిసు న్నారనీ విమర్శించారు. ప్రజావ్యతిరేక

విధానాలను రాష్ట్రప్రజలు గమనిస్తున్నారనీ, రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్‌పార్టీకి తగిన రీతిలో బుద్ధిచెపుతారనీ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బొగ్గుల దామోదరెడ్డి, పుల్యాల వాసురెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు వెంకటేశ్వర్లు, శేఖర్, లక్ష్మన్న, పాండు, బాబు. గోకారి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రైతుల పక్షపాతి..ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి..!

:- ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ

ఆలూరు,సెప్టెంబరు 29,ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల పక్షపాతి అని ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మార్కెట్‌యార్డులో పాలకవర్గ కమిటీ సమావేశాన్ని మార్కెట్ యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మార్కెట్‌యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ మాట్లాడుతూ ఆలూరు మార్కెట్ యార్డు అభివృద్ధి కొరకు అహర్నిషలు కృషి చేస్తానన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశారన్నారు. రైతన్నల కోసం ఎన్నో అభివృద్ధి,సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అర్హులైన ప్రతిఒక్కరికి అందచేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఆలూరు నియోజకవర్గంలో మంత్రి గుమ్మనూరు జయరాం సహకారంతో మార్కెట్‌యార్డు అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తానన్నారు. సీజన్‌కంటే ముందే రైతన్నలు పండించిన పంటకు మద్దతు ధర ప్రకటిస్తామని సిఎం జగన్ హామీ ఇచ్చారన్నారు. హామీ ఇచ్చిన మాటను నెరవేర్చేవిధంగా మద్దతు ధర ప్రకటిస్తూ పోస్టర్లను విడుదల చేశారు. అలాగే వ్యవసాయ మార్కెట్ కమిటీ జూన్ 2023నుండి ఆగస్టు నెల వరకు ఆదాయం వ్యయంలను ఆయన పరిశీలించారు. పాలకవర్గ సభ్యులు మొలగవల్లి చిన్నఈరన్న,కార్యదర్శి శాంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ పద్ధతులతో గొర్రెలు,మేకల పెంపకంలో లాభాల బాట..

దేవనకొండ,సెప్టెంబరు 29,ప్రభాతవార్త : శాస్త్రీయ పద్ధతులతో గొర్రెలు మరియు మేకల పెంపకంలో లాభాలు అర్జించవచ్చని కర్నూలు డివిజన్ ఉప సంచాలకులు డా దుర్గాప్రసన్న బాబు, గోనెగండ్ల ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డా.జి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం దేవనకొండలో జీవాల కాపరులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని గొర్రెల పెంపకందారుల శిక్షణ కేంద్రం ప్యాపిలి వారు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్న జీవాల పెంపకందారులు తమ మందలో విత్తన పొట్టేళ్లను జన్యు సంబంధం లేని వేరే మంద నుంచి తీసుకుని పెంచినట్లయితే మంచి పిల్లలు పుట్టి మరణాలు అరికట్టవచ్చన్నారు. సకాలంలో నట్టల మందు టీకాలను వేసుకున్నట్లయితే జీవాలలో మరణాలు తగ్గి లాభాలు అర్జించవచ్చన్నారు. అనంతరం గొర్రెల పెంపకదారుల శిక్షణ కేంద్రం ప్యాపిలి వారి రిసోర్స్ పర్సన్స్ డా రామసుబ్బారెడ్డి,సహాయ సంచాలకులు ఎస్‌టిసి ప్యాపిలి డా. జానకి,పశువైద్యాధికారి ఆధ్వర్యంలో గొర్ల పెంపకందారులకు యాజమాన్యం మీద బ్రీడింగ్ మీద మేత మేపే విధానాల మీద పూర్తిగా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దేవనకొండ మండల పశువైద్యాధికారులు డా అనిలా,డా వెంకటేష్,డా వీరేష్,పశువైద్య సహాయకులు,సిబ్బంది పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు ఎస్ఐ ఆర్థిక సహాయం

:- మంచి మనసు చాటుకున్న ఎస్ఐ నాగేంద్ర

హాలహర్వి,సెప్టెంబరు 29,ప్రభాతవార్త : తల్లిదండ్రులను కోల్పోయి నా అన్నవారు లేక దిక్కుతోచని స్థితిలో ఉన్న చిన్నారులకు హాలహర్వి ఎస్ఐ నాగేంద్ర ఆర్థిక సహాయం అందించి చిన్నారులకు ధైర్యం నింపారు. వివరాల్లోకి వెళితే మండలంలోని బాపురం గ్రామంలో శారదమ్మ,మంజూ దంపతులు కూలీ పనిచేసుకుంటూ జీవనం సాగించేవారు. అయితే గత ఐదేళ్ల క్రితం శారదమ్మ భర్త మంజు అనారోగ్యంతో మృతిచెందాడు. భర్త చనిపోవడంతో శారదమ్మ ఇద్దరు పిల్లలు పూజ,గణేష్‌లను చూసుకుంటూ జీవనం సాగించేది. అయితే గత 6నెలల నుంచి శారదమ్మకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చింది. ఉన్న డబ్బంతా శారదమ్మ చికిత్సలకే సరిపోయింది. అయినా శారదమ్మ కోలుకోలేదు. గత 5రోజుల క్రితం ఆమె మృతిచెందింది. శారదమ్మ మృతితో ఆమె పిల్లలు పూజ,గణేష్‌లు అనాధలుగా మిగిలారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ నాగేంద్ర శుక్రవారం బాపురం గ్రామానికి వెళ్లి అనాధ పిల్లలను పరామర్శించారు. తల్లిదండ్రుల మృతికి గల కారణాలను తెలుసుకున్నారు. అనాధ పిల్లలు పూజ,గణేష్‌లకు రూ.5వేలు ఆర్థిక సహాయం అందించి మంచి మనసును చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా ఉన్న పూజ,గణేష్‌లకు అన్ని విధాలుగా సహాయ,సహకారాలు అందిస్తామని తెలిపారు. పిల్లలను చదివించేందుకు హైదరాబాద్ అమ్మ జ్యోతి ట్రస్టు వారితో మాట్లాడడం జరిగిందన్నారు. భవిష్యత్తులో పిల్లల చదువు కోసం ట్రస్టు ద్వారా అన్ని సహాయ,సహకారాలు అందేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

జగన్‌మోహన్‌రెడ్డి పైశాచికానందం కోసమే చంద్రబాబు అక్రమ అరెస్ట్

బనగానపల్లెరూరల్,సెప్టెంబర్29,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి అధ్యక్షతన టీడీపీ క్లస్టర్,యూనిట్ ఇన్‌చార్జ్‌ల ఆధ్వర్యంలో సామూహిక రిలే నిరాహార దీక్షలను నిర్వహించారు.ఈ దీక్షల్లో పాల్గొన్న యూనిట్,క్లస్టర్ ఇన్‌చార్జ్‌లకు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి వారికి పూలమాలలువేసి మద్దతు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా క్లస్టర్,యూనిట్ ఇన్‌చార్జ్‌లు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు స్కిల్‌డెవలప్‌మెంట్‌లో అవినీతి చేశారని ఎలాంటి ఆధారాలు లేకపోయినా అక్రమంగా అరెస్ట్ చేయడం ఈ ప్రభుత్వానికి సిగ్గు చేటన్నారు.అలాగే ఈ అక్రమ అరెస్ట్‌కు సంబంధించి నారా చంద్రబాబు నాయుడును కస్టడీకి తీసుకున్న వారిని మీ దగ్గర ఏమైనా ఆధారాలు ఉంటే మాకు చూపించాలని ఆయన కోరినప్పటికి వారు ఎటువంటి సమాధానం ఇవ్వకుండా మీరు మాత్రమే జవాబు చెప్పాలనడం చాలా దారుణమన్నారు.కేవలం ఈ ప్రభుత్వం చంద్రబాబు నాయుడి పై వ్యక్తిగత కక్షతోనే ఈ అరెస్ట్ చేయడం జరిగిందని వారు తెలిపారు. అదే విధంగా ఈవైసీపీ నాయకులు రాజా ్యంగంలోని ఒక వ్యవస్థ అయిన పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని అధికార మదంతో ఇలాంటి దారుణాలకు ఒడిగట్టడం జరుగుతుందన్నారు.అలాగే చంద్రబాబు నాయుడిని కస్టడీలో ఉంచడం జరిగిందని అదే విధంగా నారా లోకేశ్‌ను అరెస్ట్ చేయాలని వారు కుట్రపన్నడం జరుగుతుందన్నారు.ఎందుకంటే ఈ వైసీపీ ప్రభుత్వ పాలన పై ప్రజలు పూర్తి స్థాయిలో ఇబ్బందులకు గురికావడం జరిగిందని ఇప్పటికే ప్రజల్లో చాలా వరకు వ్యతిరేకత వచ్చిందని వారు గ్రహించడం జరిగిందన్నారు.అలాగే చంద్రబాబు నాయుడును,లోకేశ్‌ను అరెస్ట్ చేయకపోతే చంద్రబాబు నాయుడు సభలు,లోకేశ్ యువగళం పాదయాత్రకు వస్తున్న ప్రజాదరణను చూసి ఈ వైసీపీ పెద్దలకు వెన్నులో వణుకు పుట్టిందన్నారు.కావునా ఈ ప్రభుత్వ పతనం మొదలైందని ఈ ప్రభుత్వం అధికారం కాపాడుకోవడం కోసమే ఇలాంటి చర్యలకు పాల్పడడం జరుగుతుందని వారు తెలియజేశారు.ఈ అక్రమ కేసుల పై ఈ వైసీపీ ప్రభుత్వానికి,అధికారులకు వారి దగ్గర ఏమైనా ఆధారాలు ఉంటే నిరూపించాలని వారు సవాల్ విసిరారు.ఈ ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా మాకు న్యాయవ్యవస్థ పై నమ్మకం ఉందని త్వరలోనే మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలాగా,మచ్చలేని మనిషిగా జైలు గోడలను బద్దలు కొట్టుకుని బయటకు వస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు.అలాగే రానున్న ఎన్నికల్లో టీడీపీ అఖండ మెజార్టీతో గెలిచి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు బొబ్బల రామమద్దిలేటిరెడ్డి,ఎస్సీ సెల్ కృష్ణనాయక్,వెల్‌కం ఫోటోస్టూడియో అల్తాఫ్,లాయర్ నాగేంద్రారెడ్డి,టీడీపీ పట్టణ అధ్యక్షులు దూదేకుల ఖాసీంబాబు,టిప్‌టాప్ కలాం తదితర టీడీపీ నాయకులు నిమ్మరసం ఇచ్చి వారి దీక్షను విరమింపజేశారు.ఈ కార్యక్రమంలో వీఆర్ లక్ష్మిరెడ్డి,చిరంజీవిరెడ్డి,బనగానల్లె నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం,క్లస్టర్ మరియు యూనిట్ ఇన్‌చార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు అండగా బుడగజంగాలు

పత్తికొండ,సెప్టెంబర్29,ప్రభాతవార్త: టీడీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చం ద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ పత్తికొండలో బుడగజంగాల నాయకులు క్రికెట్ సుంకన్న ఆధ్వర్యంలో శుక్రవారం 17వ రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.ఈ దీక్షలకు బుడగజంగాల నాయకులు సంఘీభావం తెలిపారు.పత్తికొండలోని రామకృష్ణారెడ్డినగర్,రాజీవ్‌నగర్,గాంధీనగర్ కాలనీలకు చెందిన బుడగజంగాలు దీక్షల్లో కూర్చున్నారు. ఈ దీక్షకు సంఘీభావంగా కేఈ శ్యాంబాబు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా కేఇ శ్యాంబాబు మాట్లాడుతూ అక్రమంగా,రాజకీయ కక్షతో చంద్రబాబు నాయుడిని అరెస్ట్ చేయడం దారుణమన్నారు.బుడగజంగాల వారు చంద్రబాబు నాయుడుకు అండగా ఉంటామని వారు తెలిపారు. చంద్రబాబు నాయుడిని విడుదల చేసేవరకు బుడగజంగాల వారు వివిధ రూపాల్లో నిరసనలు తెలియజేస్తామన్నారు.ఈ దీక్షల్లో కూర్చుకున్నవారు జయన్న,సుంకన్న,వెంకటరాముడు,రామన్న, రామాంజి, పూజారి మద్దిలేటి,పూజారి చిన్నలక్ష్మన్న,కాళహస్తి పరిధప్ప,ఓసీ రంగన్న,ధూపం శంకరయ్య,ధూపం రంగన్న,గుర్రప్ప,మారెప్ప,మూతి రంగన్న,కాళహస్తి కుంటిరంగన్న,కొండపల్లి రమణారెడ్డి,కొండపల్లి జయన్న,లాలప్ప,అన్నమయ్య,కొండపల్లి రాముడు,బాలరాజు,మల్లన్న,సుంకన్న,కొండపల్లి కుళాయప్ప, లింగన్న,మహేష్,లక్ష్మన్న,రామాంజి,మారెప్ప,నరసప్ప,చిన్నలక్ష్మన్న,సూరి పాల్గొన్నారు.

కోడుమూరులో కొనసాగుతున్న టీడీపీ ధీక్షలు

కోడుమూరు,సెప్టెంబర్ 29, ప్రభాతవార్త : చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ కోడుమూరులో కొనసాగుతున్న టీడీపీ రిలే నిరాహార ధీక్షలు శుక్రవారం నాటికి 17వ రోజుకి చేరాయి. ఈ ధీక్షల్లో అయ్యస్వామి,ఉమ్మడి రామచంద్రుడు,శ్రీనివాసులు,జి.వాసు, లక్ష్మన్న,గొల్ల శంకర్,చింతలయ్య,సాలప్ప,పెద్దయ్య,మదిలేటి,కార్తీకు,బి.క్రిష్ణ,జయన్న,మాదవస్వామి,మారేష్,వెంకటేశ్వర్లు,జమ్మన్నలు కూర్చున్నారు. ఈ సందర్భంగా ధీక్షల నుద్దేశించి టీడీపీ నాయకులు ప్రసంగించారు. చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కొలేక దొడ్డి దారి రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. రాష్ట్రంలోవైసీపీ ప్రభుత్వం వల్ల ఆదోగతి పాలైందన్నారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు,గూడూరు,సి.బెళగల్ మండలాల్లోని టీడీపీ నాయకులు ఆకేపోగు ప్రభాకర్,సి.బి లత,కె.యి రాంబాబు,కె.ఇ మల్లికార్జునగౌడ్,గోపాల్‌నాయుడు, అమడగుంట్ల వెంకటేశ్వర్లు,మాదన్న,గోరంట్ల తిరుమలనాయుడు,హనుమంతప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ చౌడేశ్వరీ మాత అనుగ్రహము కలుగాలి

బిజినవేముల(కోవెలకుంట్ల)సెప్టెంబరు 29,ప్రభాతవార్త : నియోజక వర్గంలోని ప్రజలందరికీ అ చౌడేశ్వరీ మాత అనుగ్రహము కలుగాలని బనగానపల్లె మాజీ యంయల్ఎ బిసి జనార్దనరెడ్డి ,ఇందిరారెడ్డిలు కోరుకున్నారు. మహాలయ పౌర్ణమిని పురుస్కరించుకుని కోవెలకుంట్ల మండలంలోని బిజినవేముల గ్రామంలో చౌడేశ్వరీ మాత జ్యోతుల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.గ్రామంలో మొత్తం 28 జ్యోతులు వెలిశాయి.ఈ ఉత్సవాలకు స్థానిక తెలుగుదేశం నాయకుడు గజ్జల.వుశేనయ్య పిలుపు మేరకు బిసి దంపతుల బిజినవేములకు రావడము జరిగింది. ఈసందర్భముగా బారీ ఊరేగింపుతో వారిని అహ్వానించారు. అనంతరము బిసి ద ంపతుల చౌడేశ్వరీఅలయం పూజలు చేశారు ఈసందర్భముగా వారు మాట్లాడుతూ అ అమ్మవారికి అనుగ్రహము ప్రజలందరికి కలుగాలని వారి పాడి పంటలు బాగుండాలని కోరుకున్నామని చెప్పారు.ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ యాడు చైర్మన్ గడ్డంనాగేశ్వరరెడ్డి పెద్దవుశేనయ్య, రాదాకృష్ణ, షరీఫ్, సుబ్బరాయుడు, మనోహరు,అదిక సంఖ్యలో తెలుగు మహిళలు పాల్గొన్నారు.

లాయర్‌పై పెట్టిన కేసును ఎత్తివేయాలని

నంద్యాల టెక్కె, సెప్టెంబర్ 29, ప్రభాతవార్తః నంద్యాల బార్ అసోసియేషన్ లాయర్ అశోక్ నాయ క్‌పై పోలీసులు పెట్టిన తప్పుడు కేసును ఎత్తివేయాలని లాయర్ బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ విజయశేఖ ర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఒక గిరిజనుడు ఉన్నత చదు వులు చదివి ఒక లాయర్‌గా ఉంటటూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబరుగా ఉన్న అశోక్ నాయక్‌పై కేసు పెట్టడం గిరిజనులను భయభ్రాం తులకు గురిచేయడమే అన్నారు. బడుగు, బలహీనవర్గాల వారికి న్యాయం చేకూర్చాలంటే ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీతో సాధ్యమని పేర్కొన్నారు. బేతంచెర్ల మండలం బుగ్గానిపల్లె తాండలో తన సొంత పొలంలో ఓ ప్రైవేట్ కంపెనీ వారు అక్రమంగా హై ఓల్టేజ్ కరెంటు స్థంబాల నిర్మాణ పనులు అడ్డుకున్నందుకు పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. తప్పుడు కేసును ఎత్తివేయాలని, కేసును తీసేసంతవరకు నంద్యాల్లో బార్ అసోసియేషన్ లాయర్లు అండగా ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రసాద్‌రెడ్డి, రవిప్రకాష్‌తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

జగన్ నిరంకుశ పాలనకు రోజులు దగ్గర పడ్డాయి

నందికొట్కూరు,సెప్టెంబర్ 29,ప్రభాతవార్త: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి నిరంకుశ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని తెలుగుదేశం పార్టీ నాయకులు విమరి ంచారు. శుక్రవారం పట్టణంలోని పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని స్కిల్ స్కాం అంటు అక్రమంగా అరెస్టు చేశారని నిరసిస్తూ 17వ రోజు పాములపాడు పార్టీ మండల అధ్యక్షులు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో సామూహిక రిలే నిరాహార దీక్షను చేపట్టారు. ఈ సంధర్భంగా టిడిపి అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి మాట్లాడుతు చంద్ర బాబు అక్రమ అరెస్టును నిఇరసిస్తూ ప్రపంచ దేశాలలో ఉన్న ఐటి ఉద్యోగులు నిరసనలు తెలియ జేస్తున్నారని అలాంటి మచ్చలేని నాయకుడు చంద్రబాబు ఆయన నాయకత్వంలో పని చేస్తున్నందుకు ఎంతో గర్వపడుతున్నామని, వైకాపా అధ్యక్షులు ఎన్ని కుట్రలు కుతంత్రలు పన్నిన చంద్రబాబును ఏమి చేయలేరని ఆయన వైపు రాష్ట్ర ప్రజలు ఉన్నారని ఆయన తెలిపారు. సాయం త్రం నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప జేశారు. ఐటిడిపి మూర్తుజావలి, రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరి గిత్తా జయసూ ర్య, బీసి సెల్ అధ్యక్షులు పాణ్యం వేణుగోపాల్, కౌన్సిలర్ బాస్కర్‌రెడ్డి, హరి ప్రసాద్ జనార్ధన్‌రెడ్డి, తెలుగుయువత నాయకులు మధు, కళాకర్, నిమ్మకాయలరాజు, బొల్లెద్దుల రాజన్న పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

-చట్టానికి వ్యతిరేకంగా పోతే జైలుశిక్ష అమలు

నంద్యాల విద్య, సెప్టెంబర్ 29, ప్రభాతవార్తః బాల్య వివాహాలు నిరూ ్మలన రక్తహీనత అనే అంశాలపై స్థానిక ప్రభుత్వ బాలికల కళాశాల నందు బాలికలకు అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ హరిచంద్ర ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. 15వ వార్డు వైసీపీ నాయకుడు సన్నాల సాయిరాం రెడ్డి, ఎస్సీ, బిసి జిల్లా కో-ఆర్డినేటర్ విజయ్‌కుమార్, మదర్‌సొసైటి ఫౌండర్ అండ్ సిఇఓ మేడిద రామారావులు పాల్గొని ప్రసంగించారు. బాల్య వివాహాల చట్టం 2006 ప్రకారం అమ్మాయికి 18, అబ్బాయికి 20 సంత్సరాలోపు అబ్బాయిలకు పెళ్లి చేస్తే చట్టరిత్యా నేరం అందుకు తల్లిదండ్రులు బాధ్యులు అవుతూ రెండు సంవత్సరాలు జైలుశిక్షకు అర్హులు అన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రభుత్వం షాదితోఫా, కళ్యాణమస్తు వంటి పథకాలు ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. బాలికలు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అనే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో బర్డ్స్ జిల్లా కో-ఆర్డినేటర్ వెంకటేశ్వర్‌రావు,మేనేజరు అరుణ, కళాశాల టీచర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

హర్షకుమార్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

హొళగుంద,సెప్టెంబరు 29,ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీలో భాద్యతాయుతమైన సీనియర్ నాయకులపై విమర్శలు చేసిన హర్షకుమార్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఆలూరు నియోజకవర్గ జిల్లా సహాయ కార్యదర్శి ఎం అమానుల్లా డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సీనియర్ నాయకులపై విమర్శలు చేస్తున్న హర్షకుమార్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ కెవిపి రామచంద్రరావు,ఏపిసిసి అధ్యక్షులు రుద్రరాజు,సిడబ్లు్యసి సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డిలపై చేసిన తప్పుడు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మొన్న రాజమండ్రిలో ప్రెస్‌మీట్ పెట్టి చంద్రబాబుకు,టిడిపికి అనుకూలంగా మాట్లాడడమే కాకుండ టిడిపి పార్టీ కోసం పనిచేస్తున్నట్లు అనిపించిందన్నారు. పార్టీ అధిష్టానం హర్షకుమార్‌పై చర్యలు తీసుకోవాలని అమానుల్లా కోరారు. ఎంతోమంది కాంగ్రెస్ నాయకులు ఇతర పార్టీలకు వెళ్లినా కెవిపి రామచంద్రరావు,గిడుగు రుద్రరాజు, రఘువీరారెడ్డిలు పార్టీలోనే ఉంటూ ఎంతో శ్రమించారన్నారు. పార్టీ కష్టకాలంలో పనిచేసినందుకు పార్టీ గుర్తించి గిడుగు రుద్రరాజుని రాష్ట్ర అధ్యక్షులుగా నియమించిందన్నారు. అలాగే డాక్టర్ రఘువీరారెడ్డికి అత్యున్నత సిడబ్లుసి సభ్యునిగా నియమించిందన్నారు. అధిష్టానం హర్షకుమార్ వ్యాఖ్యలను పరిశీలించి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

పెద్దకడుబూరు రూరల్,సెప్టెంబరు 29,ప్రభాతవార్త : మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామానికి చెందిన ఆవుల చిన్న నాగమ్మ(68)అనే వృద్దురాలు గురువారం అర్ధరాత్రి అనారోగ్యంతో మృతిచెందింది. వృద్దురాలు మృతిచెందిన విషయం తెలుసుకున్న వైకాపా మండల కన్వినర్ రామ్మోహన్‌రెడ్డి తమ పార్టీ కార్యకర్తలు శాంతిరాజు,పెద్దన్న, ఆంజనేయ,జయరాములతో మృతురాలి కుటుంబ సభ్యులకు మట్టిఖర్చులకు రూ.5వేలు ఆర్థిక సహాయం అందచేశారు. దురదృష్టవశాత్తు మృతురాలి కుమార

నిదుల కొరత లేవు-పనులు చేయించండి : ఎంఎల్ఎ

కోవెలకుంట్ల,సెప్టెంబరు 29,ప్రభాతవార్త : మా ప్రభుత్వం ప్రజల కోసం సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులకు నిదులు కొరత లేకుండా మంజూరు చేస్తున్నదని వాటిని సరిఅయిన సమయంలో ఖర్చు చేసి పలితాలను ప్రజలకు పంచి పెట్టాలని ఎంఎల్ఎ కాటసాని రామిరెడ్డి మండల స్థాయి అదికారులను కోరారు. శుక్రవారము మండల పరిషత్ కార్యాలయంలో యంపిపి భీమిరెడ్డి రమాదేవి అద్యక్షతన మండల సర్వసభ్య సమావేషము ఉదయం 11గంటలకు నిర్వహించారు.ఈ సందర్భముగా విద్యుత్ శాఖపై రచ్చకు రాగా సంబందిత ఎఈ రామ్మోన్ పనితీరు గురించి వివరిస్తు ప్రజలకు మెరుగైన కరెంటు సరఫచా చేస్తున్నామని గతంలో కంటే ఇప్పుడు ప్రజలకు సమస్యలను సత్వరమే పరిస్కరిస్తున్నామని చెప్పారు.దీనితో మండల కోఅప్షన్ సభ్యులు దిల్కుభాష కలుగ చేసుకుని కోవెలకుంట్లకు కరెంటు ఏమైన తక్కువ సరఫరా అవుతుందా సర్ అంటు ప్రశ్నించగా అలాంది ఏమీ లేనది ఈఓ సమాదానము ఇవ్వగా ఎప్పుడు పడితే అప్పుడు కోతు విదిస్తున్నారని అలాగే కరెంటు తీగలు కిందకు వేళాడుతుండగా కేవలము రెండు మూడు నెలల్లో ఇద్దరు చనిపోయని కాని మీరు వాటిని చూడము తప్ప సరి చేయ్యరని అన్నారు. అలాగే విద్యుత్ కోతలు అర్దరాత్రులు చేస్తున్నారని దీనితో దోమల వల్ల ప్రజలకు అసుపత్రుల పాలవుతున్నారని చెప్పారు.కేవలము మీరు చేస్తున్న తప్పిదాల వల్ల ప్రజలకు ఎన్నో చేస్తున్న మా ప్రభుత్వ పనితీరు జనం దూషిస్తున్నారని అన్నారు.దీనితో ఎంఎల్ఎ కలుగ చేసుకుని తాను గడప గడపకు వచ్చినప్పుడు కూడా కరెంటు తీగల సమస్య వచ్చిందని వాటిని సరి చేయాలని అదేశించారు అలాగే గత ప్రభుత్వం విద్యుత్ ట్రాన్సుఫారం, స్థంభాలు కావాలంటే మూడు సంవత్సరాలు పట్టేదని మన ప్రభుత్వం కేవలము రెండు నెలల్లో రైతుకు మూడస్థంభాలు ఉచితంగా ఇస్తునే అదనము కావాలంటే మామూలు చార్జిలు వసూలు చేసి రైతులను అదుకుంటున్నారని చెప్పారు.గ్రామ పంచాయితీలపై చర్చకు రాగా ఈఓఅర్డి రాదికారెడ్డి మాట్లాడుతుండగా దిలు 8భాష కలుగ చేసుకుని అసలే వర్షాకాలం అయినందు పరిశుభ్రత పూర్తిగా లోపించి శ్రీరామనగరులో డెంగ్యూ సోకి అసుపత్రుల పాలుఅవుతున్నారని చెప్పారు.దీనికి స్పందించి రాదికారెడ్డి వెంటనే దోమల నివారణ చర్యలు చేస్తామని చెప్పారు.అనంతరము గృహనిర్మాణ శాఖపై చర్చకుగా సంబందిత అదికార వార్శిక నివేదిక వినిపిస్తుండగా దిల్కుభాష కలుగ చేసుకుని లబ్దిదారులకు మిగిలిన బ్యాలెన్సు బిల్లు ఇవ్వాలని కోరారు బిల్లు మంజూరు అయ్యాయని చెప్పారు. ఎక్కడ ఎంత మందికి బిల్లు రాలేదో చూసిస్తామని చెప్పారు. దీని కి స్పందించి తహశీలుదారు పుష్పకుమారి కలుగ చేసుకుని వెంటనే బిల్లు మంజూరు చేయించాలని అదేశించారు.అనంతరముపంచాతీరాజ్ శాఖపై చర్చకు రాగా ఎఈ చెంచయ్య వార్శిక నివేదిక వివరిస్తుండగా ఏ గ్రామానికి ఎన్ని లక్షలు ఎంత వరకు పనులు చేశారో చెప్పాలంటూ ఎంఎల్ఎ కోరగా గుంజలపాడు, కంపమల్ల, లింగాల, భీమునిపాడు తదితర గ్రామాలకు నిదులు విడుదల చేశారని చెప్పారు.అలాగే సచివాలయాలు,అంగన్‌వాడీ కేంద్రాలు, రైతు భరోసా కేంద్రాలను అగి పోయిన గ్రామాల్లో వెంటనే చేపట్టాలని చెప్పారు. నిదులకు ఎలాంటి కొరత లేదని ముందు పనులు చేపట్టి ప్రజలకు పలితాలు అందించాలని కోరారు. అర్‌డబ్యుయస్‌పై చర్చకురాగా సంబందిత ఎఈ హరీస్ నివేదిక ఇస్తుండగా జలజీవన్ కింద చేపట్టిన పనులు ఎంత వరకు వచ్చాయని ఎక్కడ ఎంత మంజూరు చేశారు పనులు ఎంత వరకు వచ్చాయో వివరించాలని కోరారు. దీనితో ఎఈవాటిని వివరించారు. అర్‌డబ్యుయస్ కింద మొదటి విడతలో రూ 2.45కోట్లు మంజూరు కాగా 4 పనులు చేపట్టామని చెప్పారు రెండవ విడతలో 1.8కోట్లు మంజూరు కాగా నాలు 8 పనులు చేపపట్టామని చెప్పారు. మూడవ విడతలో మొత్తం 7.65కోట్లు మంజూరు కాగా అమడాల,భీమునిపాడు యంగోవిందిన్నె దోరావి, పోట్టిపాడు, పెద్దకొపెర్ల, సొదరదిన్నె గ్రామాల్లో చేస్తున్నామని వివరించారు. రెవెన్యుశాఖపై చర్చకుగా తహశీలుదారు సర్వే పనులు గురించి వివరిస్తుండగా లింగాలశేషిరెడ్డి కలుగ చేసుకుని అనుభవములో ఉన్న నా పొలం నేటికి ఫార ం బి లో లేదని అరోపించారు. దీనితో ఎ ంఎల్ఎ మాట్లాడుతూ గతంలో అంటే బ్రిటీస్ కాలంలో చేసిన సర్వే నేటికి కొనసాగుతుందని ఈ రీ సర్వేలతో మిగులు భూములు బయట పడతాయని అన్ని అదారాలు ఉంటే వాటిని మీ పేరు మీద చేస్తారని చెప్పారు. అనంతరము విద్యపై చర్చకు రాగా యంఈఓ వెంకట్రామిరెడ్డి సభ్యుల ప్రశ్నలకు సమాదానము ఇచ్చారు. అలాగే వెలుగు అదికారి గురుసా ్వమి, ఉపాది ఎపిఓ శ్రీవిద్య, ఉద్యానవన శాఖ అదికారి ధరణి, వ్యవసాయ అదికారి నిరంజన్, సభ్యుల ప్రశ్నలకు సమాదానము ఇచ్చారు ఈసందర్భముగా ఎంఎల ఎ మాట్లాడుతూ ప్రభుత ్వ అబివృద్ధి పనులకు నిదులు విడుదల చేస్తున్నది కావున వాటితో పనులు చేయించి ప్రజలకు అబివృద్ధి పలాలు పంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో యంపిడిసయ్యద్ దున్నిసా, మైనరు ఇరిగేషన్ చైర్మన్ కర్రగిరిజా సర్పంచులు, యంపిటిసి కత్తిసురేష్,మండల స్థాయి అదికారులు పాల్గొన్నారు.

వరల్డ్ హార్ట్‌డే సందర్భంగా మైపర్ విద్యార్థుల అవేర్నెస్ ర్యాలీ

కర్నూలు విద్య, సెప్టెంబర్ 29, ప్రభాతవార్తః కర్నూలు నగరంలోని ఏ క్యాంపు నందు గల మదర్ థెరిసా ఫార్మసి కళాశాల విద్యార్థులు కిమ్స్ హాస్పిటల్ సౌజన్యంతో రాజ్ విహార్ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరుకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈర్యాలీని కర్నూలు ఎంపీ సంజీవ్‌కుమార్ ప్రారంభిచి హార్ట్ ఎంతో ప్రధానమైన అవయవమని దీనికి జబ్బులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. ఈకార్యక్రమంలో మైపర్ కళాశాల డైరెక్టరు డా.ఆదిమూలపు సతీష్, గుండె సంబంధించిన నివారణల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో కిమ్స్ హాస ్పటల్ డాక్టర్లు, మరియు వైద్య సిబ్బంది, మైపర్ వైస్ ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ అఫీసర్, డా.కాసర్ల సురేష్,మైపర్అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

'అభాగ్యులకు అండగా .."

:- జడ్పీచైర్మేన్ చొరవ

- వేగవంతంగా అధికారుల స్పందన

- చెంచు గూడెం వాసుల్లో వెల్లివిరుస్తున్న సంతోషం

కొలిమిగుండ్ల, సెప్టెంబరు 29, ప్రభాతవార్త : ఏళ్ల తరబడి ఎటువంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు, ప్రజాదరణకు నోచుకోక, జనజీవనానికి దూరంగా జీవిస్తున్న కొలిమిగుండ్ల మండలం బి.తాడిపత్రి సమీపంలోని చెంచుగూడెం అభాగ్యులకు ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి తానున్నానంటూ అండగా నిలిచారు. కనీసం ఆధార్ కార్డుకు కూడా నోచుకోని చెంచుగూడెం గిరిజనులకు వేగవంతంగా అన్ని సౌకర్యాలు సమకూరుతున్నాయి. జడ్పీచైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి చొరవ, అంతే వేగంగా అధికారుల స్పందనతో వారికి ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి చకచకా చర్యలు చేపడుతున్నారు. శుక్రవారం తహశీల్దార్ ధోనీఆల్‌ఫ్రెడ్ చెంచుగూడెంలో పర్యటించి, వారికి మంజూరైన రేషన్ కార్డులు, జగనన్న భూహక్కు పత్రాలు పంపిణీ చేశారు. తహశీల్దార్ ధోనీఆల్‌ఫ్రెడ్, ఎంపిడిఒ ప్రసాదరెడ్డి తదితరులు జడ్పీచైర్మేన్ ఆదేశాలతో వారికి ఆధార్ కార్డులు మొదలు కొని, అన్నిరకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి ప్రత్యేక కృషి చేస్తున్నారు. ఇప్పటికే ప్రత్యేక విద్యుత్ లైను ఏర్పాటు చేయడంతో పాటు, బోరును ఏర్పాటు చేసి, తాగునీటిని అందిస్తున్నారు. త్వరలోనే బి.తాడిపత్రి నుండి గూడెం వరకు గ్రావెల్ రోడ్డు నిర్మాణాం మొదలు పెడతామన్న జడ్పీచైర్మేన్ ప్రకటనతో చెంచుగూడెం గిరిజనుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.

చంద్రబాబు చేసిన మంచి కూడా తప్పుగానే కనిపిస్తుంది..!

ఆదోని,సెప్టెంబరు 29,ప్రభాతవార్త : తప్పు మీద తప్పు చేస్తున్న సైకో జగన్‌కు మా నాయకుడు తెదేపా జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంచి చేసినా తప్పుగానే కనిపిస్తుందని తెదేపా సీనియర్ నాయకులు మదిరె భాస్కర్‌రెడ్డి,మాన్వి దేవేంద్రప్ప,సౌదీ రవూఫ్‌లు అన్నారు. శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా అంబేద్కర్ విగ్రహం వద్ద 18వరోజు రిలేనిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ స్కీంను స్కాంగా మార్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు జగన్‌ను నమ్మరని ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు. కేవలం చంద్రబాబుపై ఉన్న కక్ష తోనే బాబుని అక్రమంగా అరెస్టు చేశారన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే చంద్రబాబుపై కేసులు పెట్టి వేధిసు న్నారని ఇందుకు భవిష్యత్తులో ఆ పార్టీ నాయకులు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. 42ఏళ్ల రాజకీయ జీవితంలో ఎలాంటి అవినీతికి పాల్పడని నాయకుడు చంద్రబాబు అన్నారు. నాలుగున్నరేళ్లలో జగన్‌రెడ్డి చేసిన అరాచక పాలనను ఏమనాలని అన్నీ గుర్తు పెట్టుకుంటామని జగన్‌రెడ్డికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సాంబగల్ ఫకృద్దీన్,సోమశేఖర్ రెడ్డి,షేక్షావలి, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల సొమ్ము దోచుకున్న చంద్రబాబు అరెస్టు

- ఎమ్మేల్యే సుధాకర్

కోడుమూరు,సెప్టెంబర్ 29, ప్రభాతవార్త : ప్రజల సొమ్మును దోచుకున్న చ ంద్రబాబును అరెస్టు చేస్తే దొంగోడి కోసం తెలుగుదేశం పార్టీ శ్రేణులు ధీక్షలు చేస్తున్నారని కోడుమూరు ఎమ్మేల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ కార్యాలయం ఎదుట రైతులకు సబ్సిడీపై శనగ విత్తనాలను ఎమ్మేల్యే అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మేల్యే ప్రసంగించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసుల్లో రూ.371 కోట్ల రూపాయలను దొచుకున్న మాజీ ముఖ్యమంత్రి,టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అరెస్టు అయితే దీన్ని టీడీపీ శ్రేణులు రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత ంలో అధికారాన్ని అడ ్డం పెట్టుకొని ఇలా ఇంకా అనేక కుంభకోణాలు చేశారని వీటిపై ప్రభుత్వం చట్టపరంగా భాద్యులపై చర్యలు తీసుకుంటుందని, ఇలా ప్రజల సొమ్మును వినియోగించుకున్న చంద్రబాబుకు శిక్ష తప్పదన్నారు. దేశ వ్యాప్తంగా ఎక్కడా లేని విధంగా ఆ ంధ్రరాష్ట్రంలోనే పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు రుణ మాఫితో మోసం చేశారని, జగనన్న ప్రభుత్వంలో రైతులకు రైతు భరోసాతో పాటు, వ్యవసాయం సాగు చేసుకునేందుకు, కరువు కాటకాల వల్ల నష్ట పోతే కూడా ఆదుకుంటుందన్నారు. గత ప్రభుత్వాలు రబీ సీజన్‌లో రైతులకు కేవలం 25 కేజీలు మాత్రమే సబ్సిడీపై శనగ విత్తనాలను అందించిందని గుర్తు చేశారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం రైతులకు 40 కేజీలను అందిస్తునామన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంను ఎమ్మేల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్న రోగులను పరామర్శించి వారితో మాట్లాడారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు చికిత్సలు అందించడంలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించరాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి చంద్రశేఖర్,మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్,వైకాపా నాయకులు అద్దుగుల రాజశేఖరరెడ్డి,లాయర్ ప్రభాకర్,భీమిరెడ్డి,డాక్టర్ షాకీర్,విజయయాదవ్,ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

అధికారులా.. రాజకీయ నాయకులా..

వార్డులోకి వెళ్లితే రాళ్లతో ప్రజలు

కొడతారు పనులు చేయండి వైసీపి

కౌన్సిలర్ అవేదనా.

రసబాసగా సాగిన కౌన్సిల్ సమావేశం

ఎమ్మిగనూరు,సెప్టెంబర్29 ప్రభాతవార్తః మునిసిపల్ అధికారులు అధికారి పనులు చేయడం మానుకోని రాజకీయ పనులు చేస్తున్నారని 23వ వార్డు వైసిపి కౌన్సిలర్ చంద్రమోహన్‌రెడ్డి కౌన్సిల్ సమావేశంలో అన్నారు. శుక్రవారం స్థానికా మునిసిపల్ కార్యాలయంలో మున్సిపల్ సాదరణ సమావేశాని మునిసిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. వైసీపి, టీడిపి కౌన్సిలర్లు రసబాసగా 51 అంశాలతో కూడిన అజెండాను వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్ ఆమోదించాగా సభ్యులు అమోదం తెలిపారు. వైసీపి 23వ వార్డు కౌన్సిలర్ తన అవేదనాని పచ్చుకోవడానికి కౌన్సిల్‌లో లేకుండా పోయిందిని తెలపారు. ముఖ్యంగా తన వార్డులో తనకు తేలయకుండా యదచ్చగా అక్రామాలు గ్రావెల్ రోడ్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తునా ్నరని మునిసిపల్ అధికారలు ఎప్పుడు వస్తోరో ఎప్పుడు పోతారో తెలియకుండా పోతుందని అధికారి పనులు మానుకోని రాజకీయ నాయకుల అవతారం అధికారులు ఎత్తెరని వారు ఏమి చేసినా అడిగేవారు లేరన్నారు. ఆరోగ్యం బాగా లేకునా వార్డు సమస్యలను పాలకులు, అధికారుల దృష్టికి తెచ్చిన వారు పనులు చేయడం లేదని వార్డులోకి వెళ్లితే వార్డు ప్రజలు రాళ్లతో దాడి తప్ప మరోక్క దారిలేదని కౌన్సిల్‌లో వాపోయారు. ఇప్పటికైనా అవసరం లేని చోటా రోడ్లును అజెండాలో పెట్టినా వాటిని రద్దు చేసి ప్రజలు నిరంతరం ఉండె ప్రాంతలలో రోడ్లు వేయాలని కోరారు. అదేవిధంగా మైనార్టీ కాలనీలో వేస్తున్న గ్రావెల్ రోడ్లును అధికారులు పరిశీలించాలని పనులలో నాణ్యత లోపంతో రోడ్లు వేయని వాటిపై ప్రత్యేక దృష్టి పెటాలని అధికారులను కోరారు. టిడిపి కౌన్సిర్లు మాట్లాడానికి అవకాశం ఇవ్వనందుకు వారు కౌన్సిల్ సమావేశ భవనంలో బైటాయించి వారు ఆరోపణలు చేశారు.

కౌన్సిల్ సమావేశానికి కౌన్సిలర్లు డూమా..

కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్నా పనులు జరగడం లేదని కౌన్సిల్ సభ్యులు రావడం కూడా మానేశారని వార్డు సభ్యులు తెలుపుతున్నారు. ముఖ్యంగా వార్డు ప్రజలు తమ వార్డులో పనుల కోరకు నెలకి ఒకసారి జరిగే సమావేశంలో వార్డు సభ్యులు మాట్లాడానికి వెళ్లడం లేదని వారు వార్డు సమస్యలు ఎలా పరిష్కరిస్తారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

టీడిపి కౌన్సిలర్లు కార్యలయం ముందు బైటాయింపు జీప్లస్‌త్రీ గృహాలు ఎప్పుడు ప్రజలకు అందిస్తారు..

సంవత్సరాలు గడుస్తున్న ప్రజలకు జీప్లస్‌త్రీ గృహాలు ఎప్పుడు అందిస్తారని టీడిపి ప్రభుత్వంలో 90శాతం పూర్తి చేసి ఇచ్చినా వాటిని ఇవ్వడానకి ఎందకు అలస్యం చేస్తున్నారు. ప్రతి కౌన్సిల్ సమావేశంలో తెలిపినా అధికారులు, అధికార పాలకులు పెడచెవిన పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని కట్టిన గృహాలుకూడా పాడువుతున్నాయిని వెంటనే ప్రజలకు జీప్లస్‌త్రీ గృహాలను వారికి అందించాలని లేని పంక్షంలో ధర్నాలు చేస్తమని వారు డిమాండ్ చేశారు. అలగే వివర్స్ కాలనీ మైదనంలో ప్రభుత్వ స్థలములో అక్రమంగా వేసిన బంకులను తోలగించిలని ప్రతి కౌన్సిల్ మీటింగ్‌లో తెలిపినా కమిషనర్ తీస్తాము అని చెప్పడం తప్ప వాటి వంకా కన్నెంతి చూడడం లేదన్నారు. కమిషనర్ అధికారికగా విధులు నిర్వహించడం లేదని రాజకీయ నాయకుడిగా పనులు చేస్తున్నారని వారు ఆరోపించారు.

జిల్లాలో 12,474 మందికి వైఎస్సార్ వాహన మిత్ర

ఐదవ విడత ఆర్థిక సాయంగా రూ.12.47 కోట్లు జమ - జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలు, సెప్టెంబరు 29, ప్రభాతవార్త : వైఎస్సార్ వాహన మిత్ర పథకం ద్వారా జిల్లాలోని 12,474 ఆటో, టాక్సీ, మ్యాక్సీ, క్యాబ్, యండియు డ్రైవర్లకు అండగా ఉండేందుకు గాను రూ.12.47 కోట్లు రూపాయలను నేరుగా వారి ఖాతాలలోకి రాష్ట్ర ప్రబుత్వం జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన తెలిపారు. విజయవాడ విద్యాధరపురం నుండి వైఎస్సార్ వాహన మిత్ర పథకం ద్వారా రాష్ట్ర ప్రబుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,75,931 మంది ఆటో, టాక్సీ, మ్యాక్సీ, క్యాబ్, యండియు డ్రైవర్ల ఖాతాలో ఐదవ విడత ఆర్థిక సహాయంగా రూ.275.93 కోట్ల రూపాయల మొత్తాన్ని బటన్ నొక్కి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు తిలకించారు.శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలు నుండి ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.సృజన, కర్నూలు పార్లమెంటు సబ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్, డిప్యూటీ రవాణా కమీషనర్ కె.శ్రీధర్, ఆర్టీఓ ఎస్.రమేష్ లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.జి.సృజన మాట్లాడుతూ ఆటో, టాక్సీ, మ్యాక్సీ, క్యాబ్, యండియు యజమానులు/డ్రైవర్లు ఎవరి మీద ఆధార పడకుండా సొంతంగా ఆటో కొనుక్కొని తమకు తాము స్వయం ఉపాధిని కల్పించుకుంటూ స్వయం శక్తి మీద ఆధారపడి వారి కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. వీరు రోజు లక్షల మందికి ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేరుస్తున్నారన్నారు. వీరికి ఆసరాగా ప్రబుత్వం వైయస్సార్ వాహన మిత్ర కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు.. ఈరోజు వారి ఖాతాల్లోకి జమ చేసే నగదును కూడా కలుపుకుంటే దాదాపుగా ఒక్కొక్క కుటుంబానికి 50 వేల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. వైఎస్సార్ వాహన మిత్ర పథకం క్రింద జిల్లాల్లోని ఆటో, టాక్సీ, మ్యాక్సీ, క్యాబ్, యండియు డ్రైవర్ల ఖాతాల్లో వరుసగా ఐదవ విడత ఆర్థిక సాయ ంగా జమైన నగదు వివరాలు... ఆదోని నియోజకవర్గానికి సంబంధించి 1564 మంది ఆటో, టాక్సీ, మ్యాక్సీ, క్యాబ్ డ్రైవర్ల ఖాతాలో రూ.1.56కోట్లు, కోడుమూరు నియోజకవర్గానికి సంబంధించి 820 మంది ఆటో,టాక్సీ,మ్యాక్సీ,క్యాబ్ డ్రైవర్ల ఖాతాలో రూ.82లక్షలు, కర్నూలు నియోజకవర్గానికి సంబంధించి 4748 మంది ఆటో,టాక్సీ,మ్యాక్సీ,క్యాబ్ డ్రైవర్ల ఖాతాలో రూ.4.74కోట్లు, మంత్రాలయం నియోజకవర్గానికి సంబంధించి 980 మంది ఆటో,టాక్సీ,మ్యాక్సీ,క్యాబ్ డ్రైవర్ల ఖాతాలో రూ.98లక్షలు, ఆలూరు నియోజకవర్గానికి సంబంధించి 752 మంది ఆటో,టాక్సీ,మ్యాక్సీ,క్యాబ్ డ్రైవర్ల ఖాతాలో రూ.75లక్షల 20వేలు, పత్తికొండ నియోజకవర్గానికి సంబంధించి 1374 మంది ఆటో,టాక్సీ,మ్యాక్సీ,క్యాబ్ డ్రైవర్ల ఖాతాలో రూ.1.37కోట్లు, ఎమ్మిగనూరు నియోజకవర్గానికి సంబందించి 1125మంది ఆటో,టాక్సీ,మ్యాక్సీ,క్యాబ్ డ్రైవర్ల ఖాతాలో రూ.1.12కోట్లు, పాణ్యం నియోజకవర్గానికి సంబందించి 1111 మంది ఆటో, టాక్సీ, మ్యాక్సీ, క్యాబ్ డ్రైవర్ల ఖాతాలో రూ.1.11కోట్లు, జిల్లాలో 12,474 మంది ఆటో, టాక్సీ, మ్యాక్సీ, క్యాబ్, యండియు డ్రైవర్ల ఖాతాలో మొత్తం రూ.12.47కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రబుత్వం జమ చేసి వారికి అండగా నిలిచిందిని కలెక్టర్ తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, కర్నూలు పార్లమెంటు సబ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ గార్ల చేతుల మీదుగా రూ.12.47 కోట్ల మెగా చెక్కును ఆటో, టాక్సీ, మ్యాక్సీ, క్యాబ్, యండియు డ్రైవర్లకు అందించారు.కార్యక్రమంలో కార్పొరేటర్ సత్యనారాయణమ్మ, రవాణా శాఖ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నాయకులను సంతలో పశువులను కొన్నట్టు కొన్నాం....

- వైస్ చైర్మన్ వివాదాస్పంద వ్యాఖ్యాలు

- టిడిపి కౌన్సిలర్లు ఖండించిన వైనం

నంద్యాల విద్య, సెప్టెంబర్ 29, ప్రభాతవార్తః జిల్లా కేంద్రమైన నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శుక్రవారం రసాబసాగా జరిగింది. చైర్మన్ మాబున్నిసా అధ్యక్షతన కమిషనరు రవిచంద్రారెడ్డి సభా కార్యక్రమాలను నిర్వహించారు. నంద్యాల్లో 44 మంది కౌన్సిలర్లు ఉండగా 10 మంది కౌన్సిలర్లు మాత్రమే సభలో గళం విప్పడం విశేషం.ముందుగా చైర ్మన్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్యసురక్ష పథకాన్ని పట్టణంలో పకడ్బందిగా నిర్వహించాలని అందుకు షెడ్యూల్‌ను విడుదల చేశామని కౌన్సిలర్లు అందరు సహకరించి అక్టోబరు 3వ తేది నుండి జరిగే జగనన్న సురక్ష పథకాన్ని దిగ్విజయంగా పూర్తిచేయాలని తెలిపారు. వెంటనే ఫ్లోర్ లీడర్ మాబువలి మాట్లాడుతూ పట్టణంలో మున్సిపల్ స్థలాలు అక్రమణకు గురవుతున్నాయని అధికారులు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. పద్మావతీనగర్‌లోని స్టేడియంలో 6 సెంట్ల స ్థలంలో కట్టిన షెడ్డు ఎందుకు తొలగించలేదని ప్రశ్నించారు. దేవనగర్ ప్రాంతంలో కూడ మున్సిపల్ స్థలంలో షాపులు కడుతున్నారని ఫిర్యాదు చేశారు. అనంతరం వైస్ చైర్మన్ పాంషావలి ఫ్లోర్ లీడర్‌పై మాటకు మాట పెరిగింది. మేం ప్రజలు వేసిన ఓట్లతో గెలిచాం, నీవు ఏక గ్రీవంగా ఎన్నికయ్యావన్నారు. దీంతో పాంషావలి మాట్లాడుతూ మీ పార్టీ వారిని సంతలో పశువులను కొన్నట్లు కొన్నామని మీ ఇంచార్జీలు 12 మంది వార్డు కౌన్సిలర్లను టిడిపి కౌన్సి లర్లు డబ్బుకు అమ్ముడుపోయారని మీ ఇంచార్జీ సైతం పట్టించుకోలేదని పేర్కొన్నారు. దీంతో టిడిపి కౌన్సిలర్లు మాబువలి, నాగార్జు, జైనాబి, శ్రీదేవిలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పోలీసుల అండదండతో అనా డు కాళ్లు చేతులు పట్టుకొని కుటుంబ సభ్యులను భయ భ్రాంతులకు గురిచే సి నిలబడిన వ్యక్తులపై బలవంతంగా విత్‌డ్రాయిల్‌పై సంతకాలు పెట్టిం చుకున్న మీరా మమ్ములను ప్రశ్నించేది. దీంతో ఎమ్మెలే ్య సతీమణి 36వ వార్డు కౌన్సిలర్ నాగినిరెడ్డి పాంషావలిని కూర్చోమనడంతో కిక్కురుమ నకుండా కూర్చోవడం విశేషం. 12వ వార్డు కౌన్సిలర్ ఇండిపెండెంట్ అభ్యర్థి ఖుదేశ్యాంసుందర్‌లాల్ మాట్లాడుతూ పట్టణంలో ఆవుల బెడద ఎక్కువగా ఉందని రోడ్డుపై ఆవులు విచ్చలవిడిగా ఉండడం పలు ప్రమా దాలు కొనితెచ్చుకుంటున్నారన్నారు. చైర ్మన్ ఒక్కసారి ఎన్‌టిఆర్ కాంప్లెక్స్‌ను పరిశీలించాలని అక్కడ మున్సిపాలిటికి వచ్చే ఆదాయం ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. కౌన్సిలర్లు జైనాబి, శ్రీదేవి, పున్నా రాజేశ్వరీ, శోభా రాణిలు మాట్లాడారు. వారి వార్డుల సమస్యలను వివరించారు. కౌన్సిల్ సమావేశంలో 1 నుంచి 14 అంశాలను ప్రవేశపెట్టి అన్నింటిని అమోదించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు తోడు.....
ఓ నియంతపై పోరాటానికి మేం సైతం

-నంద్యాల్లో 17వ రోజు రిలేనిరాహారదీక్ష

నంద్యాల, సెప్టెంబర్ 29, ప్రభాతవార్తః మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా నంద్యాల్లో 17వ రోజు రిలే నిరాహారదీక్షలను మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి అధ్వర్యంలో నిరాహారదీక్షలు మండల టిడిపి కన్వీనర్లు గురునాథ్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, తోట రామయ్య, గుద్దేటి వెంకటేశ్వర్లు, చలపతిలు ప్రారంభించారు. ఈసందర ్భంగా మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సంఘీభావం ప్రకటించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టుతో వైసీపీలో గుబులు ప్రారంభమయిందని వచ్చే ఎన్నికల్లో టిడిప